Follow: @ANNTELUGU
ANN తెలుగు
08-07-2025
# మహా పత్రిక
మంగళవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 215 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## క్రీడాభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించండి

### ఒలింపిక్స్‌లో రెండు గేమ్స్ తెలంగాణలో నిర్వహించండి

కేంద్ర క్రీడా శాఖ మంత్రి మాండవీయకు సీఎం రేవంత్ వినతి

సీఎంను కలిసిన కపిల్ దేవ్.. స్పోర్ట్స్ యూనివర్శిటీపై చర్చ

**ఢిల్లీ, మహా :** ఖేలో ఇండియా గేమ్స్ 2026ను తెలంగాణలో నిర్వహించాలని కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ మంత్రి మన్‌సుఖ్ ఎల్. మాండవీయకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఖేలో ఇండియాతో పాటు జాతీయ క్రీడలు, జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు ఆతిథ్యమిచ్చే అవకాశాన్ని పరిశీలించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు.

మిగతా 2లో

టాప్ న్యూస్

## రప్పా, రప్పాకు భయపడతామా


- జగన్ పై మంత్రి లోకేష్ ఫైర్



02

## మీడియాపై దాడులు చేస్తే ఖబడ్దార్

- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు
- దాడులు కొనసాగితే టీ న్యూస్ అంతు చూస్తామని హెచ్చరిక
- తప్పుడు వార్తలు రాస్తే న్యాయపరంగా ఎదుర్కొంటాం




02

## ఢిల్లీకి దానం

- మంత్రి పదవిపై గురి
- సంచలనంగా మహా కథనం




02



## మహేశ్‌బాబుకు షాక్

- రియల్ ఎస్టేట్ కేసులో హీరోకు లీగల్ నోటీసులు
- ఆగస్టు 7కు కేసు విచారణ వాయిదా

వివరాలు 2లో



## 10న తెలంగాణ కేబినెట్ భేటీ

- స్థానిక ఎన్నికలు, రాజీవ్ యువ వికాసంపై చర్చ

వివరాలు 2లో



## మైనారిటీలు బందీలుగా బతుకుతున్నారు

- రిజిజు వ్యాఖ్యలపై ఒవైసీ ఫైర్
- మూకదాడులు, బుల్డోజర్ల కూల్చివేతలపై ఘాటు ప్రశ్నలు
- ముస్లిం విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల రద్దును ప్రస్తావించిన ఒవైసీ
- వక్ఫ్ బోర్డు సవరణ చట్టంపై తీవ్ర విమర్శలు

వివరాలు 2లో



# 60 మంది మహిళల్ని ఎమ్మెల్యేలుగా చేస్తా..

### మహిళా రిజర్వేషన్‌లో 50 సీట్లొస్తాయ్

నేను మరో 10 టికెట్లు ఎక్కువే ఇస్తా


ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన

ప్రతి తల్లీ రెండు మొక్కలు నాటాలె

టీచర్స్ అటెండెన్స్ బాధ్యత మహిళలకే

*త్వరలోనే మహిళా రిజర్వేషన్లు రాబోతున్నాయని, 60 మంది మహిళలను ఎమ్మెల్యేలుగా చేసే బాధ్యత తాను తీసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో 50 మంది మహిళలకు ఎమ్మెల్యేలుగా అవకాశం వస్తుంది. నేను మరో పది మందికి అదనంగా టికెట్లు ఇస్తా. చట్టసభలో మహిళల సంఖ్య 60కి చేరుతుందని సీఎం అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వ విద్యాలయంలో ఏర్పాటు చేసిన వనహోత్సవం కార్యక్రమంలో సీఎం మొక్కలు నాటారు.*

*- మహా, రాజేంద్రనగర్, హైదరాబాద్.*



03

# కాంగ్రెస్ దూకుడు

### ఉమ్మడి 10 జిల్లాలకు కాంగ్రెస్ ఇన్ ఛార్జ్‌లు

ముఖ్యనేతలకు బాధ్యతలు.. జిల్లా, మండల కమిటీలతో సహా అన్నీ ఫటాఫట్

వెంటనే రంగంలోకి దిగాలని మీనాక్షి, పీసీసీ చీఫ్ మహేష్ ఆదేశాలు



**హైదరాబాద్, మహా:** సంస్థాగత నిర్మాణంపై తెలంగాణ కాంగ్రెస్ ఫోకస్ పెట్టింది. ఇప్పటికే పార్లమెంట్ నియోజక వర్గాల వారీగా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను నియమించిన టీ పీసీసీ.. ఇపుడు ఉమ్మడి 10 జిల్లాలకు ఇన్ ఛార్జ్ లను నియమిస్తూ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఏఐసీసీ చీఫ్ ఖర్గే ఆదేశాల మేరకు కమిటీలన్నీ ఫటాఫట్ తేల్చేయనున్నారు. ఇప్పటికే జిల్లా కమిటీలతో పాటు సంస్థాగత కమిటీలపై అభిప్రాయ సేకరణలు పూర్తి కాగా.. తుదివిడతలో అన్నీ ఫటాఫట్ తేల్చేయనున్నారు. సమర్థులకు పార్టీ పగ్గాలు అప్పగించడంతో పాటు స్థానిక ఎన్నికల గెలుపు బాధ్యతను పెట్టనున్నారు. ముఖ్యనేతలు, పార్టీలో పాపులారిటీ ఉన్న రాష్ట్రస్థాయి నేతలకే బాధ్యతలు అప్పగించడంతో జిల్లా కమిటీలతో పాటు కమిటీల నియామకం సులువుగా పూర్తయిపోతుందన్న నిర్ణయానికొచ్చారు. అనంతరం ఇన్ ఛార్జిలతో జూమ్ మీటింగ్ నిర్వహించిన మహేశ్ కుమార్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ వారికి దిశానిర్దేశం చేశారు. త్వరలో గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీల నిర్మాణం చేయాలన్నారు. ఇందు కోసం వెంటనే రంగంలోకి దిగాలని ఆదేశించారు.

#### పది జిల్లాలకు ఇన్ చార్జీలు వీరే...

ఖమ్మం: వంశీ చందర్ రెడ్డి, సిడబ్ల్యుసీ మెంబర్
ఆదిలాబాద్ : అనిల్ యాదవ్, ఎంపీ
నల్గొండ: సంపత్ కుమార్, ఏఐసీసీ కార్యదర్శి
వరంగల్: అడ్లూరి లక్ష్మణ్, మంత్రి
మెదక్ : పొన్నం ప్రభాకర్, మంత్రి
హైదరాబాద్ : జగ్గారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్
మహబూబ్ నగర్: కుసుమ కుమార్, పీఏసీ మెంబర్
కరీంనగర్ : అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ
నిజామాబాద్ : అజ్మత్ హుస్సేన్, వక్ఫ్ బోర్డు ఛైర్మన్
రంగారెడ్డి : శివసేనా రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్

## ప్రతి ఒక్కరూ క్రీడల్లో రాణించాలి

- రాష్ట్రాన్ని క్రీడల్లో విశ్వవ్యాప్తం చేయాలని పిలుపు
- కబడ్డీ ఆడిన మంత్రులు పొన్నం, వాకిటి శ్రీహరి

03





## త్వరలోనే రేషన్ కార్డులు ఇస్తాం

### ఇందిరమ్మ అంటేనే పేదోడి ప్రభుత్వం

- ఇల్లు రాలేదని ఎవరూ నిరుత్సాహ పడవద్దు
- పేదలకు త్వరలోనే రేషన్ కార్డులు ఇవ్వబోతున్నాం
- మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి

**అచ్చంపేట, మహా:** ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదోడి ప్రభుత్వం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పేదోడి ప్రభుత్వం ఎలా ఉందో ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్నారు అని పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని మన్ననూరులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

మిగతా 2లో

మోటార్లను ఎప్పుడు ఆన్ చేయాలో

## మాకు తెలుసు..

### హరీశ్ రావుకు ఉత్తమ్ కుమార్ కౌంటర్



**మహా:** కల్వకుర్తి లిఫ్ట్ మోటార్లు ఆన్ చేయడం లేదన్న బీఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కౌంటర్ ఇచ్చారు. మోటార్లను ఎప్పుడు ఆన్ చేయాలో తమకు తెలుసన్నారు. ప్రతియేటా జులై చివరన లేదా ఆగస్టు 1న మోటార్లు ఆన్ చేస్తారన్నారు. గోబెల్స్ కు మించి అబద్ధాలు ప్రచారం చేయడం హరీష్ రావుకు అలవాటని ధ్వజమెత్తారు. కన్నెపల్లి పంప్ హౌస్ పై హరీష్ రావు కల్లబొల్లి మాటలు నమ్మాల్సిన అవసరంలేదన్నారు. "కల్వకుర్తి లిఫ్ట్ ప్రాజెక్టును జూలై చివరి వారంలో లేదా ఆగస్టులో ప్రారంభిస్తాం. ఇది సాధారణ ప్రక్రియ. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు," అన్నారు.

## నోరా.. మోరీనా:

- సీఎంపై కేటీఆర్ విమర్శలు
- మైనంపల్లికి షాక్.. బీఆర్ఎస్‌లో చేరికలు

02

## ఖమ్మం మార్కెట్‌లో మిర్చి మాఫియా

### జెండా పాటతో మొదలై... కొనుగోలుకు బ్రేక్

- సిండికేట్ కుట్ర వెనక మంత్రి తుమ్మల టార్గెట్?
- ఆర్డీ, జీరో డ్రామా మళ్లీ మళ్లీ?
- పంట బస్తాలతో రైతులు నిలబడిన వేళ.. వ్యాపారుల మారాం
- వానభయంతో బిక్కుమంటున్న రైతులు



**ఖమ్మం, మహా:** తెలంగాణ వ్యవసాయ ఆర్థికవ్యవస్థలో ముఖ్య వాణిజ్య పంట మిర్చి. రాష్ట్రంలో మిర్చికి ఖమ్మం ఫేమస్. ఇక్కడ మిర్చి మార్కెట్ తెలంగాణలోనే పెద్దది. ఖమ్మం మిర్చి ఘాటుకు తగ్గట్టే రాజకీయ ఘాటు కూడా ఉంటుంది. ఇటీవలి కాలంలో మిర్చి మార్కెట్ చుట్టూ తిరుగుతున్న సమస్యలు, కార్మిక సమ్మెలు, కొనుగోలు నిలిపివేతలు, సిండికేట్ వ్యవహారాలు, ఆర్డీ - జీరో మాయాజాలాలు వ్యవసాయ మార్కెట్ పై తీవ్రమైన ఆరోపణలు వెల్లువెత్తేలా చేశాయి.

మిగతా 2లో

# మైనారిటీలు బందీలుగా బతుకుతున్నారు

## రిజిజు వ్యాఖ్యలపై ఒవైసీ ఫైర్

- మూకదాడులు, బుల్డోజర్ల కూల్చివేతలపై ఘాటు ప్రశ్నలు
- ముస్లిం విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల రద్దును ప్రస్తావించిన ఒవైసీ
- వక్ఫ్ బోర్డు సవరణ చట్టంపై తీవ్ర విమర్శలు



**హైదరాబాద్, మహా:** దేశంలో మైనార్టీలు పౌరులుగా కాకుండా బందీలుగా బతుకుతున్నారంటూ ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. భారతదేశంలో మెజారిటీ వర్గాల కంటే మైనార్టీలకే ఎక్కువ ప్రయోజనాలు, రక్షణ లభిస్తోందంటూ కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు చేసిన వ్యాఖ్యలపై ఆయన సోమవారం ఘాటుగా స్పందించారు. రిజిజు వ్యాఖ్యలు వాస్తవాలను వక్రీకరించేలా ఉన్నాయని, ముస్లింలు ఎదుర్కొంటున్న వివక్షను ఆయన విస్మరించారని మండిపడ్డారు. ఎక్స్ వేదికగా అసదుద్దీన్ ఒవైసీ సుదీర్ఘ పోస్టులో తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. "భారతదేశంలో మైనార్టీలు రెండో తరగతి పౌరులుగా కూడా లేరు. మేమిప్పుడు బందీలం" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి చెబుతున్న ప్రయోజనాలు ఏమిటో చెప్పాలని ఒవైసీ నిలదీశారు. "ప్రతిరోజూ పాకిస్థానీ, బంగ్లాదేశీ, జిహాదీ అంటూ పిలిపించుకోవడం ప్రయోజనమా? మూకదాడుల్లో ప్రాణాలు కోల్పోవడమే రక్షణా? మా ఇళ్లు, మసీదులను చట్టవిరుద్ధంగా కూల్చివేయడాన్ని చూస్తూ ఉండటం ప్రత్యేక హక్కా? సాక్షాత్తు ప్రధానమంత్రి నుంచి విద్వేష ప్రసంగాలను ఎదుర్కోవడం గౌరవమా?" అని ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు. రిజిజు ఒక చక్రవర్తిలా కాకుండా, రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తిలా మాట్లాడాలని ఒవైసీ హితవు పలికారు. "మైనార్టీల హక్కులు ప్రాథమిక హక్కులే కానీ, ఎవరూ ఇస్తున్న భిక్ష కాదు" అని ఆయన స్పష్టం చేశారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని ప్రస్తావిస్తూ, హిందూ ఎండోమెంట్ బోర్డులలో ముస్లింలు సభ్యులుగా ఉండలేరని, కానీ వక్ఫ్ బోర్డులలో ముస్లిమేతరులు సభ్యులుగా చేరి మెజారిటీ సాధించేలా చట్టం చేశారని విమర్శించారు. ప్రభుత్వ విధానాల వల్ల ముస్లిం విద్యార్థులు నష్టపోతున్నారని ఒవైసీ ఆరోపించారు. మౌలానా ఆజాద్ నేషనల్ ఫెలోషిప్, ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్‌లను రద్దు చేయడాన్ని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారమే ఉన్నత విద్యలో ముస్లింల సంఖ్య గణనీయంగా పడిపోయిందని తెలిపారు. భారతీయ ముస్లింల పిల్లలు వారి తల్లిదండ్రుల కంటే అధ్వాన్న స్థితిలో ఉన్నారని, తరతరాల అభివృద్ధి తిరోగమనంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము మెజారిటీ వర్గాల కన్నా ఎక్కువ ఏమీ కోరడం లేదని, రాజ్యాంగం హామీ ఇచ్చిన సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని మాత్రమే డిమాండ్ చేస్తున్నామని ఒవైసీ స్పష్టం చేశారు.

క్రీడాభివృద్ధికి రూ.100 కోట్లు

# కేటాయించండి

## ఒలింపిక్స్‌లో రెండు గేమ్స్ తెలంగాణలో నిర్వహించండి

కేంద్ర క్రీడా శాఖ మంత్రి మాండవీయకు సీఎం రేవంత్ వినతి

సీఎంను కలిసిన కపిల్ దేవ్.. స్పోర్ట్స్ యూనివర్శిటీపై చర్చ



(మొదటిపేజీ తరువాయి)


కేంద్ర మంత్రి మన్‌సుఖ్ ఎల్.మాండవీయను ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం కలిశారు. ఖేలో ఇండియా కింద క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి, క్రీడాకారుల శిక్షణ, క్రీడా నిపుణులఎంపిక ఇతర కార్యక్రమాలకు నిధులు కేటాయించాలని కోరారు. భువనగిరిలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం, రాయగిరిలో స్విమ్మింగ్ పూల్, మహబూబ్‌నగర్‌లోని పాలమూరు యూనివర్సిటీలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో మల్టీపర్పస్ హాల్, హైదరాబాద్ హకీంపేట్ లో అర్చరీ రేంజ్, సింథటిక్ హాకీ ఫీల్డ్, ఎల్.బి.స్టేడియంలో స్క్వాష్ కోర్టు, నేచురల్ ఫుట్‌బాల్ ఫీల్డ్ అభివృద్ధి, సింథటిక్ ట్రాక్, గచ్చిబౌలిలో హాకీ గ్రౌండ్ నవీకరణ, నల్గొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణాలకు రూ.100 కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రి మాండవీయను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే క్రీడా వసతుల మెరుగుకు అన్నివిధాలా కృషి చేస్తోందని... కేంద్ర ప్రభుత్వం నుంచి తగిన సహకారం ఇవ్వాలని సీఎం కోరారు. 2036లో దేశంలో నిర్వహించే ఒలింపిక్స్‌లో కనీసం రెండు ఇవెంట్లు తెలంగాణలో నిర్వహించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు గతంలో మాదిరే రైలు ప్రయాణాల్లో ఛార్జీ రాయితీ ఇవ్వాలని సీఎం కోరారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (క్రీడలు) ఏ.పి.జితేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కేంద్ర పథకాలు, కేంద్ర ప్రాయోజిత పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు

# మీడియాపై దాడులు చేస్తే ఖబడ్దార్

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు

**దాడులు కొనసాగితే టీ న్యూస్ అంతు చూస్తామని హెచ్చరిక**

**తప్పడు వార్తలు రాస్తే న్యాయపరంగా ఎదుర్కొంటాం**



**హైదరాబాద్, మహా:** తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు ప్రతిపక్ష బీఆర్ఎస్, అధికార కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మీడియా సంస్థలపై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ బీఆర్ఎస్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. మీడియా సంస్థలపై బీఆర్ఎస్ శ్రేణులు దాడులు చేస్తున్నాయని, ఇది అత్యంత దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. ఎన్నికల్లో ప్రజలు చిత్తుగా ఓడించినా బీఆర్ఎస్ నేతలకు ఇంకా బుద్ధి రాలేదని విమర్శించారు. మీడియా సంస్థలకు ప్రభుత్వం తక్షణమే రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏబీఎన్ కార్యాలయానికి భద్రత కల్పించాలని బీజేవైఎం కార్యకర్తలకు సూచించినట్లు తెలిపారు. ఇకపై మీడియాపై గానీ, సామాన్య ప్రజలపై గానీ దాడులు చేస్తే ఊరుకునేది లేదని, వారి అంతు చూస్తామని హెచ్చరించారు. "మీడియా సంస్థలపై దాడులు చేస్తే ఖబడ్దార్... టీ న్యూస్ సంగతి చూస్తాం" అని బీఆర్ఎస్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తాము వాక్ స్వాతంత్ర్యాన్ని గౌరవిస్తామని, తమపై తప్పుడు వార్తలు రాస్తే న్యాయపరంగానే ఎదుర్కొంటామని, దాడులు చేయబోమని స్పష్టం చేశారు.

**ఓవైసీ భవనం మేమే కూలుస్తాం**

పాతబస్తీలోని సల్కం చెరువు భూమిలో ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ నిర్మించిన అక్రమ కాలేజీ భవనంపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఆయన తప్పుపట్టారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని భవనాన్ని కూల్చలేమని ప్రభుత్వం చెప్పడంపై మండిపడ్డారు. అక్బరుద్దీన్‌కు ఒక న్యాయం, మూసీ పరీవాహక ప్రాంతాల్లోని పేదలకు మరో న్యాయమా అని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే ఆ అక్రమ కట్టడాన్ని కూల్చివేయాలని, లేకపోతే ప్రజల పక్షాన బీజేపీయే ఆ పని చేస్తుందని కాంగ్రెస్ సర్కారుకు అల్టిమేటం జారీ చేశారు.

# రప్పా, రప్పాకు భయపడతామా

## జగన్ పై మంత్రి లోకేష్ ఫైర్



**నెల్లూరు,మహా :** ప్రతిపక్షంలో ఉన్నా మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డిలో మార్పు రాలేదని, ఇప్పటికీ హెలికాఫ్టర్లలోనే తిరుగుతున్నారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. సోమవారం నెల్లూరునియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో మంత్రి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఎక్కడికి వెళ్లినా మనుషుల్ని చంపుకుంటూ వెళ్తున్నారని.. పల్నాడు జిల్లా పర్యటనలో ఒకరిని పరామర్శించడానికి వెళ్లి ముగ్గురిని చంపారని మండిపడ్డారు. 'జన సమీకరణ మనం చేయలేక కాదు.. మనవల్ల ప్రజలు ఇబ్బంది పడకూడదు. కారు కింద కార్యకర్త పడితే కనీసం దిగి చూడలేదు. దిగి చూసి ఆసుపత్రికి పంపించి ఉంటే బతికేవాడు. బాధిత కుటుంబం తల్లిని తీసుకువచ్చి కనీసం కూర్చోపెట్టలేదు. గ్లాస్ మంచినీరు అయినా ఇచ్చారా?. సొంత కార్యకర్త చనిపోతే నిల్చొని రెండు భుజాలు తట్టి వెళ్లిపోయారు' అంటూ ఫైర్ అయ్యారు. వైఎస్సార్ హయాంలోనే 164 మంది కార్యకర్తలను చంపారని.. అప్పుడే భయపడలేదని.. రప్పా, రప్పాకు భయపడతామా? అని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉండగా చంద్రబాబు ఇంటి గేటుకు తాళ్లు కట్టారని గుర్తు చేశారు.

# డిల్లీకి దానం

## మంత్రి పదవిపై గురి.. సంచలనంగా మహా కథనం

**హైదరాబాద్, మహా :** తెలంగాణలో కేబినెట్ విస్తరణపై చర్చ ఊపందుకున్న వేళ కాంగ్రెస్ సీనియర్ నేత, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మంత్రి పదవిపై గట్టిగా దృష్టిసారించారు. ఇందులో భాగంగా సోమవారం ఆయన ఢిల్లీకి పయనమయ్యారు. పార్టీ అధిష్టానాన్ని కలిసి కేబినెట్‌లో తనకు అవకాశం కల్పించాలని కోరనున్నట్లు సమాచారం. ఈ పర్యటన తెలంగాణ కాంగ్రెస్ వర్గాల్లో ఆసక్తిని రేపుతోంది. మినిస్టర్ దానం? రాజీనామాకు రెడీ అంటూ తెరవెనుక వ్యూహాలపై మహా పత్రికలో సోమవారం ప్రచురితమైన కథనం సంచలనంగా మారింది. దీనిని నిజం చేస్తూ మంత్రి పదవిపై గాంధీభవన్ లో స్పందించిన దానం, తర్వాత ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

**మంత్రి పదవి హైకమాండ్ నిర్ణయం**

ఢిల్లీ పర్యటనకు ముందు సోమవారం ఉదయం గాంధీ భవన్‌లో దానం నాగేందర్ మీడియాతో మాట్లాడారు. తనకు మంత్రి పదవి వస్తుందా? లేదా? అనేది పార్టీ హైకమాండ్ నిర్ణయిస్తుందని ఆయన పేర్కొన్నారు. రాబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీదే విజయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌ను మాజీ మంత్రి కేటీఆర్ స్వీకరించాలని, దానిని వక్రీకరించడం సరికాదని హితవు పలికారు. ఈ సందర్భంగా దానం బీజేపీపై విమర్శలు గుప్పించారు. బీజేపీ నేతలు తమ అంతర్గత సమస్యలను ముందుగా పరిష్కరించుకుంటే మంచిదని సూచించారు. ఎందరో బీసీ నేతలు అధ్యక్ష పదవిని ఆశించినా, దానిని ఓసీ వర్గానికి కట్టబెట్టారని ఆరోపించారు. కేంద్రమంత్రి హోదాలో కిషన్ రెడ్డి, తాను గెలిచిన సికింద్రాబాద్‌కు ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. కేంద్రం ప్రకటించిన పసుపు బోర్డుకు కనీసం కార్యాలయం కూడా లేదని ఆయన విమర్శించారు.

**కేబినెట్ లో మూడు ఖాళీలు**

ప్రస్తుతం తెలంగాణ కేబినెట్‌లో మూడు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. ఇటీవల మూడు పదవులను భర్తీ చేసిన అధిష్టానం, మిగిలిన వాటి భర్తీపై కసరత్తు చేస్తోంది. ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే పర్యటన సందర్భంగా దీనిపై చర్చ జరిగింది. ఈసారి బీసీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయా వర్గాల నేతలు కోరుతున్న నేపథ్యంలో దానం ఢిల్లీ పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది. హైకమాండ్ నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది.

# త్వరలోనే రేషన్ కార్డులు ఇస్తాం




(మొదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. 'గత పదేళ్లు పరిపాలించిన బీఆర్ఎస్ నేత కేసీఆర్ ఎన్నికలప్పుడు పేదవాళ్లకు ఇండ్లు ఇస్తానని మాయమాటలు చెప్పి ఇవ్వలేదు.పేదలను మోసం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 96 వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేసి 60 వేల ఇండ్లు మాత్రమే పూర్తి చేశారు. మరో 30 వేలు మొండి గోడలతో అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. మన్ననూరు వెళ్లే దారిలో హాజీ పూర్ దగ్గర మొండి గోడలతో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించడం జరిగింది. త్వరలో వాటి నిర్మాణాలు కూడా పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని అధికారులకు సూచించా.

**ఇండ్లు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిది..**

ఇందిరమ్మ ప్రభుత్వం గత ప్రభుత్వంలా కాదు. ప్రతి చెంచు కుటుంబానికి ఇల్లు ఇస్తుంది. రాష్ట్రంలో ఉన్న 12 వేల చెంచు కుటుంబాలతో పాటు ఐటీడీఏ ప్రాంతాల్లో ఉంటున్న ఆదివాసీల కలుపుకొని సుమారు 26 వేలకు పైగా ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. చెంచులు ఎక్కడ ఉన్నా తప్పకుండా ఇందిరమ్మ ఇల్లు ఇస్తాము. మొదటి విడతలో ఇల్లు రాలేదని ఎవరూ నిరుత్సాహ పడవద్దు. అర్హులైన వారందరికీ మూడు విడతలలో ఇండ్లు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిది.

**పేదలకు త్వరలోనే రేషన్ కార్డులు...**

.రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో 4.5 లక్షల ఇండ్లు ఇవ్వాలని నిర్ణయించాము. వీటిలో 2.5 లక్షల ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. వారికి ప్రతి సోమవారం బిల్లులు చెల్లిస్తున్నాము. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వాళ్ల పార్టీ వాళ్లకే ఇండ్లు ఇచ్చింది. మేము అలా కాదు. ఏ కులం, ఏ మతం అని, ఏ పార్టీకి ఓటు వేశారని మేము అడగం. పేద వారు అయి వుంటే చాలు అదే ఇందిరమ్మ ఇండ్లకు అర్హత. గత ప్రభుత్వం పదేండ్లలో చేయలేనిది మన ప్రభుత్వం 10 నెలల్లోనే చేసి చూపించింది. పేదలకు త్వరలోనే రేషన్ కార్డులు కూడా ఇవ్వబోతున్నాము. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నాటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గోదావరి నీటిని కృష్ణా పరివాహక ప్రాంతమైన చేవెళ్లకు తీసుకొచ్చేందుకు ప్రాణహితచేవెళ్ల పథకాన్ని ప్రారంభిస్తే దాన్ని కొనసాగించకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్లాది రూపాయల కమిషన్ కోసం కాళేశ్వరం నిర్మించింది. బనకచర్ల కూడా ఆ ప్రబుద్ధులు చేసిన నిర్వాకమే. ఇందిరమ్మ ప్రభుత్వం ఉన్నంత వరకు గోదావరిలో ఒక్క నీటి చుక్క కూడా వదులుకోము. తెలంగాణ హక్కులను కాపాడుకుంటాం' అని మంత్రి చెప్పారు.

# ఖమ్మం మార్కెట్‌లో మిర్చి మాఫియా



(మొదటిపేజీ తరువాయి)

సోమవారం ఉదయం నుంచి ఖమ్మం మిర్చి మార్కెట్‌లో వ్యాపారుల ఊహించని బహిష్కరణ, రైతుల్లో తలెత్తిన ఆందోళన, పాలకవర్గ అప్రభుత్వ పాలనా తీరుపై నిపుణుల విమర్శలు ఇవన్నీ కలిసి ఒక పెద్ద నాటకాన్ని ఆవిష్కరిస్తున్నట్లు కనిపిస్తోంది. ఇది కేవలం వ్యాపార విరమణ కాదేమో... దీని వెనుక పెద్ద కుట్రలూ, రాజకీయ లక్ష్యాలూ ఉన్నాయంటూ తీవ్రంగా చర్చ జరుగుతోంది ఖమ్మం మిర్చి మార్కెట్‌లో సోమవారం ఉదయం పరిస్థితి అనూహ్యంగా మారిపోయింది. మామూలుగా అయితే వేలాది బస్తాల మిర్చిని దక్కించుకోవాలన్న దాహంతో దూసుకొచ్చే వ్యాపారులు, సోమవారం మాత్రం జెండా పాట ముగిసిన వెంటనే సైతం కొనుగోళ్లు ఆపేసి, వెనక్కు తగ్గారు. "మేం కొనలేం... సమస్యలు పరిష్కరించాకే మళ్లీ వస్తాం" అంటూ వినిపించిన వారి మాటలు రైతులను తీవ్ర ఆందోళనలోకి నెట్టాయి. రైతులు పంట బస్తాలతో నిలబడిన వేళ, వ్యాపారులు మాత్రం చలించలేదు. "వర్షం వస్తే మిర్చి తడుస్తుందన్న భయంతో తహతహలాడుతున్నాం. కానీ కొనుగోలుకు ఎవరూ ముందుకు రావడం లేదు" అంటున్నారు రైతులు. ఖమ్మం జిల్లాలో వాణిజ్యపంటలలో ప్రధానంగా మిర్చి పంటకే ఎక్కువ పెట్టుబడి పెట్టే రైతులు, మార్కెట్ స్తంభిస్తే ఆర్థికంగా పెనుదెబ్బ తగలనుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


**సిండికేట్ కుట్రలు**

వ్యాపారులు చెప్పే కారణాలు వేరే... అయితే అంతర్గతంగా జరుగుతున్న చర్చలు మాత్రం ఆందోళనకరంగా ఉన్నాయి. మార్కెట్‌లో జీరో బిల్లులు, ఆర్డీ పేరిట జరిగే అక్రమాలు గతంలో మీడియా హైలైట్ చేయడంతో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్వయంగా రంగంలోకి దిగారు. ఫలితంగా అక్రమాలకు కొంతవరకే చెక్ పడినట్టు గుసగుసలు. కానీ ఇప్పుడు మళ్లీ అదే వ్యవహారాలు పునరావృతం కావాలనే కుట్ర నడుస్తోందా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. సిండికేట్ ధోరణులు మళ్లీ తెరపైకి వచ్చాయి. కొందరు వ్యాపారులు మామూలుగా కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నా... పెద్ద వ్యాపార దండ్రుల హుస్సేన్ అంటే హుస్సేన్... వామ్మో అంటే వామ్మో! మరి వీరి వెనుక రాజకీయంగా పెద్ద కుట్ర ఉందా? ముఖ్యంగా తుమ్మల గారిపై విమర్శల వర్షం కురిపించేందుకు పూర్వ ప్రణాళికనా? అనుమానాలు పెరిగిపోతున్నాయి. మరొక కీలక విషయం ఏమిటంటే, ఇటీవలే వాణిజ్య శాఖ అధికారులు, ఇంటిలిజెన్స్ వర్గాలు కొంతమంది వ్యాపారుల లావాదేవీలపై బిన్న కోణాల్లో విచారణ మొదలుపెట్టారు. ఇకపై ఆన్లైన్ బిల్లులకే గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని, బయటి అమ్మకాలు నియంత్రించాలని అధికారుల ఆదేశాల నేపథ్యంలో... వ్యాపారుల నిరసనల వెనుక నిజంగా ఆర్థిక ప్రయోజనాల మోహమేనా? లేదా దీని వెనుక ఎవరైనా రాజకీయ నాయకుడిని లక్ష్యంగా చేసుకునే కుట్ర ఉందా? ఇకపై జరగబోయే పరిణామాలు అత్యంత కీలకమైనవే. ఒకవైపు రైతుల జీవితాలు తుంగలో తొక్కబడుతున్నాయన్న ఆవేదన, మరోవైపు అధికారుల విచారణ భయం, ఇంకొకవైపు మంత్రి పేరును కలుషితం చేసే కుట్ర ప్రయత్నాలు... ఇవన్నీ కలిసిపోతే ఖమ్మం మార్కెట్ రాజకీయ వ్యూహాలకు రంగస్థలంగా మారినట్లే. దీనిపై ప్రభుత్వం, మంత్రి తుమ్మల స్వయంగా స్పందిస్తేనే రైతులకు న్యాయం జరగనుంది. ఖమ్మం మిర్చి మార్కెట్ వేదికగా రైతు, వ్యాపారి, రాజకీయ నాయకులు మధ్య జరుగుతున్న ఈ సమీకరణం... మామూలు మార్కెట్ సమస్యగా మిగలకుండా... వ్యవస్థలోని లోపాల్ని, కుట్రల్ని, మాఫియా ను బయటపెడుతోంది. మార్కెట్ నడిపే వ్యాపార దృక్పథాన్ని కాకుండా, రైతు దృష్టిని కేంద్రంగా పెట్టే విధానం ఏర్పడాలని, సిండికేటుగాళ్ళకు ప్రభుత్వం ముకుతాడు వేయాలని రైతులు కోరుతున్నారు.

# మహేశ్‌బాబుకు షాక్

## రియల్ ఎస్టేట్ కేసులో హీరోకు లీగల్ నోటీసులు

**ఆగస్టు 7కు కేసు విచారణ వాయిదా**



**హైదరాబాద్, మహా:** రియల్ ఎస్టేట్ కేసులో నటుడు మహేశ్ బాబుకు లీగల్ నోటీసులు జారీ చేసిన రంగారెడ్డి జిల్లా వినియోగదారుల కోర్టు, తాజాగా ఆ కేసు విచారణను ఆగస్టు 7కు వాయిదా వేసింది.

**ఇంతకీ ఏమిటీ కేసు..**

రంగారెడ్డి జిల్లా వినియోగదారుల కోర్టు సినీ నటుడు మహేష్‌బాబుకు నోటీసులు జారీ చేసింది. ఓ రియల్ ఎస్టేట్ సంస్థకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించిన కేసులో ఆయనను మూడో ప్రతివాదిగా కోర్టు చేర్చింది. ఈ కేసులో మొత్తం ముగ్గురు ప్రతివాదులకు కోర్టు నోటీసులు జారీ చేసింది. కోర్టు పంపిన నోటీసులు అందిన తర్వాత వారు వ్యక్తిగతంగా లేదా న్యాయవాదుల ద్వారా హాజరు కావొచ్చని పేర్కొంది. ఓ మహిళా డాక్టర్, మరో వ్యక్తి కలిసి కంచర్ల సతీష్ చంద్ర గుప్తా మాటలు నమ్మి బాలాపూర్‌లో ఒక్కో ప్లాటు కొనుగోలు చేయడానికి రూ.34.80 లక్షలు చెల్లించారు. అన్ని లేఅవుట్ అనుమతులు ఉన్నాయని, మహేష్‌బాబు ఫోటోతో ఉన్న బ్రోచర్‌లోని వెంచర్ ప్రత్యేకతలకు ఆకర్షితులైన వీరు, ప్లాట్ల కొనుగోలుకు డబ్బు చెల్లించారు. తమ డబ్బు తిరిగి ఇవ్వమని కోరగా, రెండో ప్రతివాది అతికష్టం మీద కేవలం రూ.15 లక్షలు మాత్రమే వాయిదాల్లో తిరిగి ఇచ్చారు. మిగిలిన డబ్బు తిరిగి ఇవ్వడంలో రెండో ప్రతివాది జాప్యం చేస్తూ మోహం చాటేయడంతో, బాధితులు మిగతా డబ్బును తిరిగి ఇప్పించాలని వినియోగదారుల కోర్టును ఆశ్రయించారు. తాము రెండో ప్రతివాదికి పైకం చెల్లించినట్లు కోర్టుకు నివేదించారు.

**మహేశ్ స్పందిస్తారా?..**

కేసు విచారణ సమయంలో బాధితులు 'తాము మహేశ్ బాబు యాడ్ చూసి మోసపోయినట్లు' పేర్కొన్నారు. సూర్య డెవలపర్స్ తమను మోసం చేశారని, తమకు రావాల్సిన డబ్బులను తిరిగి ఇవ్వడం లేదని వెల్లడించారు. అయితే వినియోగదారుల కమిషన్ ఈ కేసు విచారణను వచ్చే నెల 7కి వాయిదా వేసింది. మరి ఈ కేసు విషయంలో మహేశ్ బాబు నుంచి ఎలాంటి స్పందన వస్తుందో చూడాలి.

# కేసీఆర్ నాట్లు .. రేవంత్ ఓట్లు మధ్య రైతుబంధు

**గ్రామాల్లో ఎరువులు, యూరియా కొరత తీవ్రంగా ఉంది**

**మాజీ మంత్రి హరీష్ రావు మండిపాటు**

**హైదరాబాద్, మహా :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనను గాలికొదిలేసిందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. కేవలం పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం ఇప్పుడు రైతుబంధు నిధులను విడుదల చేస్తోందని ఆయన ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ పాలనను ప్రస్తుత ప్రభుత్వంతో పోలుస్తూ విమర్శలు గుప్పించారు. "కేసీఆర్ రైతుల అవసరాలు గుర్తించి నాట్లకు, నాట్లకు మధ్య రైతుబంధు ఇచ్చారు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓట్లకు, ఓట్లకు మధ్య రైతుబంధు ఇస్తోంది" అని ఆయన ఎద్దేవా చేశారు. ఇది పూర్తిగా రాజకీయ లబ్ధి కోసమేనని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ, గ్రామాల్లో ఎరువులు, యూరియా కొరత తీవ్రంగా ఉందన్నారు. ప్రభుత్వం రైతుల అవసరాలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాల వల్ల పాలన కుంటుపడిందని ఆయన ఆరోపించారు

# నోరా.. మోరీనా

## సీఎంపై కేటీఆర్ విమర్శలు.. మైనంపల్లికి షాక్.. బీఆర్ఎస్ లో చేరికలు



**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డి అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారని.. అవి చేయలేదని చెప్పారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఉమ్మడి మెదక్ జిల్లాలకు చెందిన పలు పార్టీల నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి కోతలు సరిపోవని.. కర్రు కాల్చి వాతలు పెట్టాలన్నారు. ఆ విధంగా మీరందరూ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. గతంలో చాలా మంది ముఖ్యమంత్రులను చూశామని.. కానీ ఇలాంటి ముఖ్యమంత్రిని తాను చూడలేదంటూ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డిది నోరా లేకుంటే మోరీనా అంటూ సందేహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. రుణ మాఫీ లేదు.. రైతు బంధు లేదంటూ రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు.

# 10న తెలంగాణ కేబినెట్ భేటీ

## స్థానిక ఎన్నికలు, రాజీవ్ యువ వికాసంపై చర్చ

**హైదరాబాద్, మహా:** జులై 10న తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. సీఎం రేవంత్ అధ్యక్షతన సెక్రటేరియట్ లోని ఆరో ఫ్లోర్ లో మధ్యాహ్నం 2 గంటలకు కేబినెట్ సమావేశం కానుంది. ఈ మేరకు సీఎస్ రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు ఇచ్చిన తీర్పు, రిజర్వేషన్ల ఖరారు, రాజీవ్ యువ వికాసం స్కీమ్, బనకచర్ల అడ్డుకోవడంపై స్టేట్ యాక్షన్ ప్లాన్, ప్రభుత్వ స్కూళ్ల పరిస్థితి, అడ్మిషన్లు, ఇన్ ఫ్రాస్ట్రక్చర్లు, మెడికల్ కాలేజీల స్థితిగతులు, డ్రగ్స్ నియంత్రణ, సన్నబియ్యం పంపిణీ తదితర అంశాలపై చర్చించే అవకాశం ఉన్నది.



# 60 మంది మహిళల్ని ఎమ్మెల్యేలుగా చేస్తా..

**హైదరాబాద్, రాజేంద్రనగర్, మహా :** త్వరలోనే మహిళా రిజర్వేషన్లు రాబోతున్నాయని, 60 మంది మహిళలను ఎమ్మెల్యేలుగా చేసే బాధ్యత తాను తీసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో 50 మంది మహిళలకు ఎమ్మెల్యేలుగా అవకాశం వస్తుంది. నేను మరో పది మందికి అదనంగా టికెట్లు ఇస్తా. చట్టసభలో మహిళల సంఖ్య 60కి చేరుతుందని సీఎం అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన వనహోత్సవం కార్యక్రమంలో సీఎం మొక్కలు నాటారు. అనంతరం జరిగిన సభలో మట్లాడుతూ.. వన మహోత్సవం మంచి కార్యక్రమమని అన్నానరు. ప్రతి తల్లీ రెండు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అమ్మ ఒడిలోంచి ఏది ఇచ్చినా దానికి రక్షణ ఉంటుందని సీఎం అన్నారు. ఇంట్లో పిల్లలను పెంచడంలో నైపుణ్యం ఉన్న మహిళలు పెరట్లో ప్రతి ఏటా రెండు మొక్కలు నాటితే వాటికి సంపూర్ణంగా రక్షణ ఉంటుందని అభిప్రాయపడ్డారు. బడిలో పిల్లల అటెండన్స్ తీసుకునే బాధ్యత టీచర్లకు ఉంటే, టీచర్ల అటెండెన్స్ తీసుకునే పనిని మహిళలకు ఇచ్చామని సీఎం చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ఈ ప్రభుత్వం ముందుకు సాగుతోందని సీఎం చెప్పారు. మహిళా సంఘాలకు వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తి బాధ్యతను అప్పగించామని, దీంతోపాటు వెయ్యి బస్సులను మహిళా సంఘాలకు ఇప్పించి .. వాటిని ఆర్టీసీ హైర్ కు తీసుకునే కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. 15 సంవత్సరాల వయస్సున్న వారు కూడా మహిళా సంఘాల్లో చేరేలా చట్టాలను సవరిస్తామని సీఎం వివరించారు. గత ప్రభుత్వం మహిళలను చిన్నచూపు చూసిందని, ఐదేళ్ల పాటు రాష్ట్ర మంత్రివర్గంలో ఒక్క మహిళకు కూడా చోటు కల్పించలేదని విమర్శించారు.

**ఉద్యమంలా వన మహోత్సవం**

అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... వృక్షో రక్షిత రక్షితః చెట్లను పెంచడం ద్వారా మనల్ని మనం రక్షించుకోవడం జరుగుతుందని, జీవవైవిధ్యన్ని కాపాడుకోగలుగుతామని అన్నారు. చెట్లను పెంచడం ద్వారా వర్షాలు సకాలంలో కూరుస్తాయని, వంద శాతం మొక్కలు నాటేందుకు కృషి చేయాలని, భౌగోళిక పరిస్థితి మెరుగుపడే విధంగా రాష్ట్రమంతా విరివిగా వనాలు పెంచాలని, అందుకు అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ శాఖ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, పీసీసీఎఫ్ సువర్ణ , ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్, కమిషనర్ కర్ణన్, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ క్రీడల్లో రాణించాలి

- రాష్ట్రాన్ని క్రీడల్లో విశ్వవ్యాప్తం చేయాలని పిలుపు
- కబడ్డీ ఆడిన మంత్రులు పొన్నం, వాకిటి శ్రీహరి



**హుస్నాబాద్, మహా:** తెలంగాణ రాష్ట్రాన్ని క్రీడల్లో విశ్వవ్యాప్తం చేయాలని మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి ఆకాంక్షించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో పర్యటించిన వారు.. అక్కడి మినీ స్టేడియాన్ని సందర్శించారు. క్రీడాకారుల్లో ఉత్సాహం నింపేందుకు మంత్రులు పొన్నం, వాకిటి శ్రీహరి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, ఎండీ సోనీ బాలాదేవి కబడ్డీ ఆడారు. అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడారు. దేశం గర్వించదగ్గ క్రీడాకారులుగా ఎదిగి రాష్ట్రానికి ఖ్యాతి తీసుకురావాలని రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసులు, డైరీ, ఫిషరీస్, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి క్రీడాకారులకు సూచించారు. సోమవారం మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్ లు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి తో కలిసి హుస్నాబాద్ పట్టణంలోని మినీ స్టేడియంను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక క్రీడాకారులు, విద్యార్థులతో క్రీడా సౌకర్యాలపై మాట్లాడి క్రీడల అభివృద్ధికి ఏం కావాలో అడిగి తెలుసుకున్నారు.

**క్రీడల అభివృద్ధికి రూ.600 కోట్లు..**

ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో మొదటి మంత్రివర్గ సమావేశంలోనే క్రీడా పాలసీని ప్రకటించి అంతర్జాతీయ స్థాయిలలో, ఒలంపిక్ గేమ్స్ లో రాష్ట్ర క్రీడాకారులు పథకాలు సాధించి రాష్ట్రానికి విశ్వవ్యాప్తంగా పేరు తేవాలనే ఉద్దేశంతో క్రీడల అభివృద్ధికి రూ.600 కోట్ల నుంచి రూ.700 కోట్ల రూపాయల బడ్జెట్ లో పెట్టారని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు ఎదగడానికి సాధారణమైన కృషి సరిపోదని క్రీడలే శ్వాసగా భావించి నిరంతరం సాధన చేస్తేనే సాధ్యమవుతుందని క్రీడాకారులుగా ఎదగడానికి అవసరమైన మౌలిక వసతులను ప్రభుత్వం సమకూరుస్తుందని ఇష్టమైన క్రీడారంగాలలో 13, 14, 15 సంవత్సరాల నుండే కఠినంగా శ్రమిస్తే దేశం గర్వించదగ్గ క్రీడాకారులు ఎదుగుతారని తెలిపారు. భవిష్యత్తులో ఈ ప్రాంతం నుండి ప్రతి ఒక్కరూ పాల్గొని క్రీడల్లో రాణించాలి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.హుస్నాబాద్ నియోజకవర్గ క్రీడలకు పెట్టింది పేరు అని, హుస్నాబాద్ నుండి కబడ్డీ, ఖోఖో క్రీడలతో పాటు ఇతర క్రీడలలో రాష్ట్ర జాతీయ స్థాయిలో అనేక మంది క్రీడాకారులు ఎదగారని అన్నారు. ప్రతి గ్రామంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామని దాన్ని స్థానిక విద్యార్థులు, యువకులు ఉపయోగించుకోవాలని కోరారు.

## అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

### హైదరాబాదీ కుటుంబం సజీవదహనం

**డాలస్:** అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఓ మినీ ట్రక్కు వచ్చి కారును ఢీకొన్న ఘటనలో హైదరాబాద్‌కు చెందిన ఓ కుటుంబం సజీవదహనమైంది. ఈ ఘటన తీవ్ర విషాదం నింపింది. హైదరాబాద్‌లోని సుచిత్రలో నివాసం ఉండే తేజస్విని, శ్రీవెంకట్ దంపతులు తమ ఇద్దరు పిల్లలతో కలిసి వెకేషన్ కోసం డాలస్‌కు వెళ్లారు. సెలవులు ఉండటంతో అట్లాంటాలోని తమ బంధువుల ఇంటికి కారులో వెళ్లి డాలస్‌కు తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. గ్రీన్‌కౌంటీ వద్ద రాంగ్ రూట్‌లో వచ్చిన ఓ మినీ ట్రక్కు వీరు ప్రయాణిస్తున్న కారును ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో మంటల్లో చిక్కుకొని నలుగురూ ప్రాణాలు కోల్పోయారు. డీఎన్ఏ శాంపిల్స్ తీసుకొని మృతదేహాలను పోలీసులు అప్పగించనున్నారు.

### ఎమ్మెల్సీ కవితతో ఈటల రాజేందర్

## కీలక అనుచరుడి భేటీ

- ఎమ్మెల్సీ కవితతో భేటీ అయిన మేడ్చల్ బీజేపీ నేత రామిడి వెంకట్ రెడ్డి
- వెంకట్ రెడ్డి బీజేపీకి రాజీనామా చేసి జాగృతిలో చేరతారనే ప్రచారం

**మేడ్చల్, మహా:** మేడ్చల్‌కు చెందిన బీజేపీ నేత రామిడి వెంకట్ రెడ్డి మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు గట్టి మద్దతుదారుగా ఉన్నారు. సోమవారం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితతో సమావేశం కావడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈటలకే బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి దక్కుతుందని ఆయన ఆశించగా... అధిష్టానం అనూహ్యంగా రామచందర్ రావును ఎంపిక చేయడంతో ఆయన తీవ్ర అసంతృప్తికి గురైనట్లు కథనాలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ఆయన ఎమ్మెల్సీ కవితతో భేటీ అయ్యారని, బీజేపీకి రాజీనామా చేసి తెలంగాణ జాగృతిలో చేరబోతున్నారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇదివరకే ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీకి రాజీనామా చేయగా, ఇప్పుడు వెంకట్ రెడ్డి బాటలో మరికొంతమంది నేతలు పార్టీని వీడతారనే ప్రచారం జరుగుతోంది.

# స్వర్ణకారులపై వేధింపులు మానుకోవాలి

- బంగారం వృత్తి చేసుకునే వారికి రుణాలు ఇవ్వాలి
- కార్పొరేట్ సంస్థలతో పోటీ పడేలా విశ్వకర్మలకు చేయూతనివ్వాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్, మహా:** స్వర్ణకారుల వృత్తిదారులపై ప్రభుత్వం వేధింపులు మానుకోవాలని తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ కార్పోరేట్ నగల దుకాణాల రాకతో స్వర్ణకారులకు ఉపాధి అవకాశాలు సన్నగిల్లి వారి జీవితాలు దుర్భరంగా మారిపోయాయన్నారు. మరోవైపు పోలీసులు లేనిపోని కేసులతో స్వర్ణకారులను ఇబ్బంది పెడుతున్నారు. దీంతో స్వర్ణకారులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. పోలీసులు దొంగ బంగారంకు సంబంధించి దొంగలను పట్టుకోలేక.. చోరీ కేసులను క్లియర్ చేసుకునే ఎత్తుగడలో భాగంగా యాక్ట్ 411ను అడ్డం పెట్టుకుని స్వర్ణకారులపై అక్రమ కేసులు మోపుతున్నారన్నారు. బీసీ వర్గానికి చెందిన స్వర్ణకారుల మనుగడ నేటీ రోజుల్లో అనేక రకాలుగా సవాల్ గా మారిందన్నారు. వారు ఆత్మహత్యలు చేసుకోవద్దని..బంగారం వృత్తి చేసుకునే వారికి సర్కారు రుణాలు ఇవ్వాలని కవిత కోరారు. కార్పొరేట్ సంస్థలతో పోటీ పడేలా విశ్వకర్మలకు ప్రభుత్వం చేయూతనివ్వాలని కోరారు. అదే సమయంలో స్వర్ణకారుల వృత్తిదారులను వేధించేందుకు కారణమవుతున్న యాక్ట్ 411ను సవరించాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణ కేసీఆర్ జాగీరా?

- వాళ్ల కుటుంబానికి వేల కోట్ల ఆస్తులు ఎక్కడివి?
- కాస్ట్లీ బట్టలు వేసుకుంటే కేటీఆర్ ఓర్వలేకపోయారు
- ఆ ఛానల్‌కు చుక్కలు చూపిస్తామం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, మహా:** తెలంగాణ కేసీఆర్ జాగీరా అంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఆంధ్రజ్యోతి సంస్థలపై బీఆర్ఎస్ శ్రేణులు దాడులు చేసే అవకాశం ఉన్నట్లు వచ్చిన వార్తలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థల ఎండీ వేమూరి రాధాకృష్ణ రాసిన కథనం వాస్తవమని.. ఏబీఎన్ మీద దాడి చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. బీఆర్ఎస్‌కు ఛానల్ ఉందని.. ఆ ఛానల్‌కు చుక్కలు చూపిస్తామంటూ వార్నింగ్ ఇచ్చారు. కేసీఆర్ కొడుకు అహంకారం తగ్గలేదన్నారు. వాడు వీడు అని తిడితే కేసీఆర్ కుటుంబం కార్లను కూడా తిరగనివ్వమన్నారు. రాధాకృష్ణ రాసింది ముమ్మాటికీ వాస్తవమని బండి సంజయ్ స్పష్టం చేశారు. తెలంగాణకు ముందు తెలంగాణ తరువాత కేసీఆర్ కుటుంబ ఆస్తులు ఎంత అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబానికి వేలకోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయన్నారు. కేసీఆర్ కుటుంబం తెలంగాణ ఉద్యమంలో ఎన్ని లాఠీ దెబ్బలు తిన్నదంటూ కేంద్రమంత్రి ప్రశ్నల వర్షం కురిపించారు. ‘నా కుమారుడు కాస్ట్లీ బట్టలు వేసుకుంటే కేటీఆర్ ఓర్వలేకపోయారు. నా కుమారుడు స్థాయి కంటే కేటీఆర్‌ది తక్కువ స్థాయి. కేసీఆర్ ఉద్యమం చేయకపోయినా ఆంధ్రజ్యోతి రాసింది. కేసీఆర్ తాగి ఫామ్‌హౌస్‌లో పడుకుంటే ఉద్యమాన్ని ఆంధ్రజ్యోతి నడిపింది. అప్పుడు ఏబీఎన్ ఆంధ్రజ్యోతి మంచిది అయింది. ఇప్పుడు చెడ్డది అయిందా. తెలంగాణ రావాలని కేసీఆర్‌కు ఏబీఎన్ మద్దతు తెలిపింది.

## గొర్రెలు..బర్రెలు ఇస్తే ఏం చేసుకోవాలి?

### కేటాయించిన శాఖలపై మంత్రి వాకిటి శ్రీహరి అసంతృప్తి

**హైదరాబాద్, మహా :** తనకు కేటాయించిన శాఖలపై మంత్రి వాకిటి శ్రీహరి అసంతృప్తి వ్యక్తం చేశారు. పదేళ్లలో ఆగమైన శాఖలను తనకు ఇచ్చారని అన్నారు. ఐదు శాఖలూ ఆగమాగంగానే ఉన్నాయన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. ‘ఇది అదృష్టమో.. దురదృష్టమో తెలియదు. పశుసంవర్ధక శాఖ గందరగోళంగా ఉంది. యువజన సర్వీసులు ఇస్తే నేనేం చేసుకోవాలి? గొర్రెలు, బర్రెలు ఇస్తే ఏం చేసుకోవాలి?’’అని అన్నారు. అంతకుముందు కరీంనగర్‌లో క్రీడా పాఠశాలలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. క్రీడా పాఠశాలల అంతర్గత పోటీలు నిర్వహిస్తామని వెల్లడించారు. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేస్తామన్నారు. కబడ్డీ, హ్యాండ్ బాల్ కోర్టుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్‌లో క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేస్తామన్నారు.

## అమెరికాలోని టెక్సాస్‌లో భారీ వరదలు

### జల ప్రళయానికి 82 మంది మృతి, 41 మంది గల్లంతు

**మృతుల్లో 28 మంది చిన్నారులు ఉన్నట్లు అధికారుల వెల్లడి**

**ఒక క్యాంపు నుంచి 10 మంది బాలికలు, కౌన్సలర్ అదృశ్యం**

**ఇంటర్నెట్ డెస్క్, మహా :** చూస్తుండగానే కళ్ల ముందే ఓ రోడ్డు అదృశ్యమైంది. ఐదు నిమిషాల వ్యవధిలో ప్రశాంతంగా ఉన్న ప్రాంతం ఉగ్రరూపం దాల్చిన నదిలా మారిపోయింది. అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో లానో నది సృష్టించిన ఈ బీభత్సానికి సంబంధించిన దృశ్యాలు ఇప్పుడు సామాజిక మాధ్యమంలో వైరల్‌గా మారాయి. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు నదులు పోటెత్తడంతో పలు ప్రాంతాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. గ్వాడల్పే నది సమీపంలోని క్యాంప్ మిస్టిక్‌లో ఉంటున్న 10 మంది బాలికలు, ఒక కౌన్సలర్‌తో సహా 11 మంది వరద ప్రవాహంలో కొట్టుకుపోయారు. కేవలం రెండు గంటల వ్యవధిలోనే ఈ క్యాంపు ఏకంగా 20 అడుగుల నీటిలో మునిగిపోయిందంటే వరదల తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ వరద విలయం కారణంగా టెక్సాస్‌లో తీవ్ర విషాదం నెలకొంది. ఇప్పటివరకు అధికారిక లెక్కల ప్రకారం 82 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 41 మంది ఆచూకీ తెలియరాలేదు. మృతుల్లో చిన్నారులు కూడా ఉండటం ఆవేదన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించేందుకు సిద్ధమవుతున్నారు. స్థానిక అధికారులతో కలిసి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నామని, బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు.



## అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రదాత వైఎస్ఆర్!

- ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడు
- వైఎస్ఆర్ జయంతి సందర్భంగా
- నివాళులు అర్పించిన టీపీసీసీ చీఫ్

**హైదరాబాద్, మహా:** ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. వైఎస్ఆర్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి మహేశ్ కుమార్ గౌడ్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. వైఎస్ఆర్ చూపిన మార్గం మాకు శిరోధార్యమని చెప్పారు. వారు పాటించిన క్రమశిక్షణ, కఠోర శ్రమ, రాజకీయాల్లో చూపిన ధైర్యసాహసాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వైఎస్ఆర్ ఆశయాల సాధనే లక్ష్యంగా, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుదాం అని పిలుపునిచ్చారు. వైఎస్ఆర్ స్ఫూర్తితో ఆ మహానుభావుడు కలలు కన్న సమాజాన్ని సాధించుకుందాం అని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.

# పీఎంశ్రీ అద్భుత స్కీం

- ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దే అవకాశం వచ్చింది
- తెలంగాణలో 832 స్కూళ్లు ఎంపికైనయ్
- ఒక్కో స్కూల్ కు రూ.కోటి నుండి రూ.2.25 కోట్లుదాకా కేంద్ర నిధులొస్తాయి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- జగిత్యాల జిల్లా వెంకట్రావుపేట స్కూల్ ను సందర్శించిన కేంద్ర మంత్రి

PM SHRI
Pradhan Mantri ScHools for Rising India
Creating holistic and well-rounded individuals equipped with key 21st Century skills

**కరీంనగర్, మహా :** కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎంశ్రీ చాలా అద్భుతమైన పథకమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ పథకం కింద ఎంపికైన ఒక్కో స్కూల్ కు రూ. 90 లక్షల నుండి రూ.2.25 కోట్ల దాకా కేంద్రం నిధులిస్తోందన్నారు. మోదీ ప్రభుత్వం మాత్రం ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటుంటే రాష్ట్ర పాలకుల్లో కొందరు మాత్రం కార్పొరేట్ సంస్థల పైసలకు అమ్ముడుపోయి వాళ్లకు వత్తాసు పలుకుతూ ప్రభుత్వ విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. ఈ రోజు జగిత్యాల జిల్లా మేడిపల్లి, భీమారం మండలాల్లో పర్యటించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ రోజు కేంద్ర ప్రభుత్వ నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. వెంకట్రావుపల్లెలో పీఎంశ్రీ పథకం కింద ఎంపికైన వెంకట్రావుపేట స్కూల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, అధ్యాపకులను ఉద్దేశించి కేంద్ర మంత్రి ప్రసంగిస్తూ పీఎంశ్రీ పథకం కింద వెంకట్రావుపల్లె పాఠశాల ఎంపికైన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆదేశాల మేరకు ఇక్కడికి వచ్చిన. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేందుకు మోదీ కృషి చేస్తున్నారన్నారు. యూపీఏ పాలనలో విద్యా రంగానికి బడ్జెట్ లో రూ.68 వేలు కోట్లు మాత్రమే కేటాయిస్తే, మోదీ ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరంలోనే 1.28 లక్షల కోట్లు కేటాయించింది. గత 11 ఏళ్లలో రూ.8 లక్షల కోట్లకుపైగా ఖర్చు చేసిందన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే టీచర్లు ఎంఈడీ, బీఈడీసహా టీచర్ కోర్సులన్నీ పాసైన వాళ్లే ఉంటారు కానీ ప్రైవేట్ స్కూళ్లలో పనిచేసే టీచర్లు అలా కాదు అర్హతలు లేనివాళ్లే ఎక్కువ ఉంటారన్నారు. దురదృష్టమేందంటే ప్రభుత్వ స్కూళ్లలో అటెండర్లు కూడా లేని దుస్థితి నెలకొందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా విద్యా వ్యవస్థను మార్చాలనే ఆలోచన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పీఎం శ్రీ కింద ఎంపికైన ప్రాథమిక పాఠశాలకు రూ. 90 నుండి 1 కోటి వరకు, సీనియర్ స్కూల్ కు 2 కోట్ల నుండి 2.25 కోట్ల రూపాయల వరకు నిధులిస్తున్నామన్నారు. ఈ నిధుల వల్ల స్కూల్ కు అవసరమైన మౌలిక సదుపాయాలన్నీ కల్పించవచ్చన్నారు. అందులో భాగంగా దేశ వ్యాప్తంగా 14500 పాఠశాలలను పీఎంశ్రీ కింద చేర్చాలని నిర్ణయిస్తే, ఇప్పటి వరకు 13076 స్కూళ్లను ఎంపిక చేశామన్నారు. తెలంగాణలో 832 స్కూళ్లను పీఎంశ్రీ కింద ఎంపికై కేంద్ర నిధులు పొందుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలకు పూర్తిగా సహకరిస్తున్నాయన్నారు. దురదృష్టమేమిటంటే చాలా చోట్ల రాష్ట్ర పాలకులు కార్పొరేట్ సంస్థల పైసలకు అమ్ముడుపోయి వాళ్లకు వత్తాసు పలుకుతూ ప్రభుత్వ విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు.

మోదీ ప్రభుత్వం మాత్రం ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటోందన్నారు. డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ విద్యను అభ్యసించే వారితోపాటు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించే వాళ్లకు కేంద్ర ప్రభుత్వం స్కాలర్ షిప్పులు ఇస్తూ ప్రోత్సహిస్తోంది. దీనిని వినియోగించుకుని దేశానికి సేవ చేయాలని, అంబేద్కర్, గాంధీ, సర్దార్ పటేల్, నరేంద్రమోదీలా మారాలని కోరుతున్నామన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎక్కువ స్కూళ్లను పీఎం శ్రీ పథకం కింద చేర్చేందుకు యత్నించిన అట్లాగే అతి త్వరలో రాజన్న సిరిసిల్ల జిల్లాతోపాటు హుస్నాబాద్ నియోజకవర్గంలో నవోదయ, సైనిక స్కూళ్ల ఏర్పాటు చేయబోతున్నామన్నారు. దీంతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే టెన్త్ విద్యార్థి, విద్యార్థులకు 20 వేల స్కూళ్లను ఉచితంగా పంపిణీ చేయబోతున్నామని, సీఎస్సార్ ఫండ్స్ కింద ఈ సైకిళ్లను కొనుగోలు చేయడం జరిగిందని, ఈనెల 9 నుండి సైకిళ్ల పంపిణీ ప్రారంభించి నెలరోజుల్లో పూర్తి చేస్తామన్నారు. అట్లాగే ఆ తరువాత ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చదివే విద్యార్థిని, విద్యార్థులందరికీ స్కూల్ కిట్ బ్యాగ్స్ అందజేస్తామన్నారు.

# నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

## అధికారులకు మంత్రి దామోదర వార్నింగ్

- కొనే ప్రతి వస్తువుకూ వారంటీ ఉండాలని సూచన
- ఎక్విప్‌మెంట్స్ పై స్టాండర్డ్ లిస్ట్ తయారు చేయాలని ఆదేశం



**హైదరాబాద్, మహా:** ప్రభుత్వ హాస్పిటల్స్‌లో ఎక్విప్‌మెంట్ మెయింటనన్స్‌పై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. రాష్ట్రస్థాయిలో ఒక ప్రత్యేక వ్యవస్థను ఇందుకోసం ఏర్పాటు చేయాలని హెల్త్ సెక్రటరీకి సూచించారు. రాష్ట్రస్థాయిలో టీజీఎంఎస్ఐడీసీ హెడ్ ఆఫీసులో ఐదుగురు బయోమెడికల్ ఇంజనీర్లతో కూడిన సెంట్రల్ మానిటరింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. టీజీఎంఎస్ఐడీసీలో ఎక్విప్‌మెంట్ విభాగం జనరల్ మేనేజర్‌గా సీనియర్ బయోమెడికల్ ఇంజనీర్‌ను నియమించాలని సూచించారు. ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో సబ్ యూనిట్లను ఏర్పాటు చేయాలని, అవసరాన్ని బట్టి ప్రతి సబ్ యూనిట్‌లో ఒకరిద్దరు బయోమెడికల్ ఇంజనీర్లను నియమించాలని ఆదేశించారు. ఎక్విప్‌మెంట్ మెయింటనన్స్ విషయంలో హాస్పిటల్‌లో పనిచేసే టెక్నీషియన్లకు, ఎలక్ట్రీషన్లకు బేసిక్ ట్రైనింగ్ ఇప్పించాలని సూచించారు.

**నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు..**

మిషన్ రిపేర్ వచ్చిన గంటలోపల హాస్పిటల్ సూపరింటెండెంట్ సబ్ యూనిట్‌కు, హెడ్ ఆఫీస్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. సూపరింటెండెంట్ నుంచి సమాచారం వచ్చిన 6 గంటలలోపల బయోమెడికల్ ఇంజనీర్ ఆ హాస్పిటల్‌ను సందర్శించి, సమస్య ఏంటో గుర్తించాలన్నారు. మైనర్ రిపేర్లు ఉంటే హాస్పిటల్ స్థాయిలో ఒక్కరోజులోనే ఆ సమస్యను పరిష్కరించే విధంగా కొత్త సిస్టమ్ ఉండాలని మంత్రి ఆదేశించారు. మేజర్ రిపేర్లు ఉంటే మూడు రోజుల లోపల ఆ సమస్యను పరిష్కరించి, యంత్రాన్ని వర్కింగ్ కండీషన్‌లోకి తీసుకురావాలన్నారు. ఒకవేళ ఏవైనా స్పేర్ పార్ట్స్ అవసరమైతే, వెంటనే సంబంధిత ఎక్విప్‌మెంట్ సప్లయర్‌కు సమాచారం ఇచ్చి దాన్ని రిపేర్ చేయించాలన్నారు. ఎక్విప్‌మెంట్ పూర్తిగా ఉపయోగంలో ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత హాస్పిటల్ సూపరింటెండెంట్లదేనన్నారు. ప్రతి యంత్రం, ఫర్నీచర్ పేషెంట్లకు ఉపయోగపడేలా చూసుకోవాలని మంత్రి సూచించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. హాస్పిటల్ స్థాయిని బట్టి, ఏ హాస్పిటల్‌లో ఏయే ఎక్విప్‌మెంట్ ఉండాలో ఒక స్టాండర్డ్ లిస్ట్ తయారు చేయాలని మంత్రి ఆదేశించారు. ఇందుకోసం నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, డీఎంఈ నరేంద్ర కుమార్, వీవీపీ కమిషనర్ అజయ్ కుమార్ సభ్యులుగా కమిటీని నియమించారు. ఈ కమిటీ నివేదిక ఆధారంగా అన్ని హాస్పిటల్స్‌లో ఎక్విప్‌మెంట్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు.

Z కేటగిరి

# కార్యకర్తలే కథానాయకులు..
# రేవంత్ కొత్త ఒరవడి!!

**రేవంత్ రెడ్డి వేరొకరి ట్రెండ్ ఫాలో అయ్యే వ్యక్తి కాదు.తానే ఒక కొత్త ట్రెండ్ సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారు.అందుకే యిపుడు 'ఫేస్ ఆఫ్ ద తెలంగాణ'గా అతి తక్కువకాలంలోనే గుర్తింపు తెచ్చుకున్నారు.దాదాపు పదేండ్ల పాటు తెలంగాణకు 'ముఖం'గా కేసీఆర్ ఉండేవారు.ఆయనను ఓడించి అధికారపగ్గాలు చేబట్టిన తర్వాత తన చాణక్యంతో, చాకచక్యంతో రేవంత్ రెడ్డి తెలంగాణ రాజకీయాలపై తన 'ముద్ర' వేసే పనిలో ఉన్నారు.**

''ఈ సారి సెంచరీ పక్కా.15 పార్లమెంటు సీట్లనూ గెల్చుకుంటాం.పార్టీ కార్యకర్తలే మా బ్రాండ్ అంబాసిడర్లు.సోషల్ మీడియా యుద్ధంలో కల్వకుంట్ల కుటుంబం బద్దలు కావాలి.వచ్చేవి కార్యకర్తల ఎన్నికలు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలను గెలిపించుకోవాలి.కార్యకర్తలకు నూటికి నూరు శాతం న్యాయం చేసే బాధ్యత నాది.రాబోయే రోజుల్లో అసెంబ్లీ సీట్ల సంఖ్య 150 కి పెరగబోతోంది.మహిళా రిజర్వేషన్ రాబోతోంది.60 మంది ఆడబిడ్డలు ఎమ్మెల్యేలు కాబోతున్నారు.మీరు ఢిల్లీకి వెళ్లాల్సిన అవసరం లేదు.మీ టికెట్ మీ ఇంటికే వస్తుంది.రాష్ట్రంలో మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం''. అని జూలై 4 న సామాజిక న్యాయ సమరభేరి సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.'ఢిల్లీకి మీరు వెళ్ళవలసిన పని లేదు.టికెట్టు మీ ఇంటికే వస్తుంది' అనే అంశం ఇందులో అత్యంత ముఖ్యమయినది.అంటే 'సెలెక్ట్ ఎలెక్ట్' అనేది రాష్ట్ర స్థాయిలో జరుగుతుందని సీఎం హామీ ఇచ్చారు. కాంగ్రెస్ హైకమాండ్ కు ఈ వ్యాఖ్యలు నచ్చినా, నచ్చకపోయినా రేవంత్ చాలా క్లారిటీతో ఉన్నారు. కొందరు మంత్రులు,సీనియర్లు మాత్రమే క్లారిటీ లేక తడబడుతున్నారు.

**తెలంగాణలో గెలవాలంటే, తెలంగాణను గెలవాలి. కాంగ్రెస్ గెలవాలంటే కార్యకర్తలు గెలవాలి.ఇదీ రేవంత్ రెడ్డి థియరీ.**

అంటే పార్టీని అన్ని స్థాయిల్లో గెలిపించాలి.ఇందుకు గాను 'ప్రాంతీయ' మోడల్ ను అనుసరించవలసిన అవసరం ఉన్నది.సహజంగానే ప్రాంతీయ పార్టీలకు ఉన్న వెసులుబాటు జాతీయ పార్టీలకు చాలా విషయాల్లో ఉండదు.జాతీయ పార్టీలు కాంగ్రెస్,బీజేపీలకు అధిష్టానం ఢిల్లీలో ఉంటుంది.కేసీఆర్ పార్టీకి ఎర్రవల్లి ఫార్మ్ హౌజ్ లో ఉంటుంది. తెలంగాణలో తమకు తిరుగులేదని అహంకారంతో విర్రవీగిన కల్వకుంట్ల గడీలను బద్దలు కొట్టి మూడు రంగుల జెండా ఎగరేయడం వెనుక రేవంత్ కృషి,సీనియర్ల చొరవ ఉన్నాయి.

**కాంగ్రెస్ అధికారంలోకి వచ్చీ రాగానే 'ప్రజా పాలన'కు నాంది పలికింది.ఈ ప్రభుత్వం మూన్నాళ్ల ముచ్చట అని,సంక్షేమపథకాలు అమలు చేయరని, ప్రభుత్వం ముక్కలవుతుందని చాలా మంది ప్రచారం చేశారు.ముఖ్యంగా బిఆర్ఎస్ విశృంఖలంగా రేవంత్ వ్యతిరేక ప్రచారాన్ని సాగిస్తున్నది. అంతూ పొంతూ లేని అసత్యాలను తమ మీడియా,సోషల్ మీడియా వేదికలపై చెలరేగిపోతున్నది.**

అందుకు భిన్నంగా పార్టీలో,ప్రభుత్వంలో భిన్నాభిప్రాయాలు ఉన్నా,అవి బయటకు రాకుండా అందరినీ కలుపుకొని పోతూ సీఎం రేవంత్ ఎంతో చాకచక్యంగా వ్యవహారాలు చక్కబెడుతున్నారు. బిఆర్ఎస్,బీజేపీ ఆశించినట్టు,లేదా కోరుకున్నట్టుగా అసమ్మతి కార్యకలాపాలు లేవు.ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా ముఠాలు కట్టినవాళ్లు లేరు.పైగా మంత్రుల శాఖల్లో వారికే స్వేచ్ఛ ఇచ్చారు.



కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనను పూర్తి చేసి బీసీల లెక్క తేల్చడం గొప్ప సాహసం.కేసీఆర్ హయాంలో ఆర్థిక వ్యవస్థ పూర్తిగా విధ్వంసం అయినా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు వెడుతోంది. 18 నెలల్లో రైతు భరోసా,సన్న వడ్లకు బోనస్,పేదలకు సన్న బియ్యం, రైతు రుణమాఫీ చేసి రైతుల రుణ విముక్తులను చేయడం రేవంత్ రెడ్డికే సాధ్యమయింది.'వరి వేస్తే ఉరే' అని ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ప్రకటనలు అందరికీ తెలుసు.కానీ కాంగ్రెస్ పాలనలో వరి వేస్తే సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నారు.

**దేశంలోనే అత్యధిక వరి పండించి తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ గా నిలబడింది.''ఒంటె పెదవుల కోసం నక్క ఎదురు చూసినట్లు రైతు భరోసా వేయొద్దని గోతికాడి నక్కలా ఎదురు చూసారు.కానీ 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతు భరోసా అందించిన ఘనత ప్రజా ప్రభుత్వానిది.రైతులకు మేలు చేసింది ఎవరో అసెంబ్లీలో చర్చిద్దాం రండి'' అని ముఖ్యమంత్రి రేవంత్ కేసీఆర్ కు సవాలు విసిరారు.**

ప్రభుత్వం మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ లను ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహిస్తోంది. ఇందిరమ్మ రాజ్యంలో ఆడబిడ్డలను ఆర్థికంగా నిలబెట్టడానికి, వాళ్ళు ఆత్మగౌరవంతో బ్రతికేలా చర్యలు తీసుకుంటున్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యమని రేవంత్ పలు సందర్భాల్లో ప్రకటించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయడం సంచలనం.''కిషన్ రెడ్డి,కేసీఆర్ కు సవాల్ విసురుతున్న.లెక్క ఒక్కటి తగ్గినా నేను క్షమాపణ చెబుతా'' అని రేవంత్ అన్నారు.18 నెలల్లో రాష్ట్రానికి 3 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకు రావడం వెనుక సీఎం రేవంత్,పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు,ఉన్నతాధికారుల కృషి ఉంది. వంద నియోజకవర్గాల్లో 20 వేల కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టడం ఏ రాష్ట్రంలో లేనిది.ప్రపంచంతో పోటీపడేలా తెలంగాణలో విద్యా ప్రమాణాలు మెరుగుపరచేందుకు ప్రణాళికలు అమలుచేయ తలపెట్టారు.యువతకు నైపుణ్యాన్ని అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని రేవంత్ రెడ్డి ఏర్పాటు చేశారు.''వచ్చే ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకుంటున్నాం.2030 ఒలింపిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించేలా యువతను తీర్చిదిద్దుతాం'' అని సీఎం ధీమా వ్యక్తం చేశారు.

''పదేండ్లు నేనే సీఎం.ప్రజలు ఆశీర్వదిస్తే మరో 20 ఏండ్లు ఇందిరమ్మ రాజ్యం కొనసాగుతుంది. పదేండ్లు నేనే ముఖ్యమంత్రి పదవిలో ఉండి ప్రజల కోసం కష్టపడి పనిచేస్తా.మళ్లీ అధికారంలోకి వస్తామని మాజీ సీఎం కేసీఆర్ కళలు గంటున్నారు. ఎలా వస్తారో చూస్తా.మీ రేవంతన్నగా చెబుతున్నా నిరుద్యోగ యువకులకు నేను అండగా ఉంటా. ఇప్పటికే నర్సింగ్ ఆఫీసర్స్, సింగరేణి ఉద్యోగాల్లో చిక్కుముడులు విప్పి నియామకాలు పూర్తి చేసాం.ఏ తప్పూ లేకుండా, ఎవరికీ నష్టం జరగకుండా రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం.నిరుద్యోగుల కోసం అర్హత వయసును 44 నుంచి 46 ఏండ్లకు పెంచాం.తెలంగాణను కబళించడానికి గంజాయి, డ్రగ్స్ ముఠాలు తిరుగుతున్నవి.వాటిని కూకటివేళ్లతో పెకిలించాల్సిన బాధ్యత పోలీసులపై ఉంది. తెలంగాణ యువతను నిర్వీర్యం చేసే గంజాయి,డ్రగ్స్ ముఠాలు రాష్ట్రంలో ఉండకూడదు''.అని గత ఫిబ్రవరి 14 న ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు.

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చినపుడు ముఖ్యమంత్రిగా ఎవరిని ఎంపిక చేయాలో పార్టీ హైకమాండ్ నిర్ణయిస్తుంది. హైకమాండ్ ఆశీస్సులతోనే రేవంత్ ముఖ్యమంత్రి అయ్యారు.అయితే వచ్చే పదేండ్లు సీఎంగా తానే ఉంటానని చెప్పడానికి తగినంత 'దమ్ము,ధైర్యం' ఉండాలి.రేవంత్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం కొందరు సీనియర్లకు ఇష్టం లేదు.కొందరు బీసీ నాయకులకు ఆగ్రహమూ తెప్పించి ఉండవచ్చు.రేవంత్ అలా మాట్లాడగానే ఆ మాటల్ని హిందీ,ఇంగ్లీష్ భాషల్లో అనువదించి హైకమాండ్ కు చేరవేసిన వారూ ఉండవచ్చు. అయితే రేవంత్ వ్యూహం వేరు.తాను శక్తివంతుడ్ని అని తన ప్రత్యర్థులకు,సొంత పార్టీలోని 'వ్యతిరేకుల'కు ఒక సందేశం పంపించారు.ఆరు నెలల్లోనే రేవంత్ ప్రభుత్వం కుప్పగూలిపోతుందని బిఆర్ఎస్ చేసిన ప్రచారాన్ని తిప్పిగొడుతూ 18 నెలలుగా ఆయన సీఎంగా కొనసాగుతున్నారు.ఇందుకు కారణం పార్టీలో,ప్రభుత్వంలో ఇదివరకెన్నడూ కాంగ్రెస్ లో చూడని ఒక 'సంఘటిత' వాతావరణం కనిపిస్తున్నది.రేవంత్ తో పెట్టుకుంటే మొదటికే మోసం వస్తుందన్న సంగతి కాంగ్రెస్ పార్టీ సీనియర్లకు తెలుసు.అలాగే పార్టీ హైకమాండ్ సీఎంలను తరచూ మార్చే సంస్కృతికి ఎప్పుడో చరమగీతం పాడడమూ వారికి తెలిసిందే. తమకంటే జూనియర్ అయినా పార్టీ అధికారంలోకి రావడం వెనుక రేవంత్ కృషిని సొంత పార్టీలోని సీనియర్లు గుర్తిస్తున్నారు.**

కాగా కేసీఆర్ చేసిన తప్పులు చేయకూడదని రేవంత్ రెడ్డి నిర్ణయించుకున్నారు.కార్యకర్తలే కాదు,పార్టీ ఎమ్మెల్యేలు,ఎంపీలు, మంత్రులు,ఇతర ముఖ్యుల పట్ల కేసీఆర్ ఎలా ప్రవర్తించారో తెలంగాణ పౌరసమాజానికి అనుభవంలో ఉన్నది.రాచరికపు పోకడలు,ఫ్యూడల్ లక్షణాలతో నాటి బిఆర్ఎస్ నాయకత్వం వ్యవహరించినందుకు గాను ప్రజలు వారిని 'బండకేసి'కొట్టారు.బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో 'సామంత రాజుల' వలె ఎట్లా చెలరేగిపోయారో,ఎలా దందాలు చేశారో,ఎంతగా సంపద పోగు చేసుకున్నారో సాధారణ ప్రజానీకం చూశారు.జిల్లా పార్టీ అధ్యక్షులుగా ఎమ్మెల్యేలను నియమించే విషయంలో ఎమ్మెల్సీ గతంలో అభ్యంతరం తెలియజేశారు.ఆమె ఇప్పటికీ అదే వాదన సాగిస్తున్నారు.2001 లేదా 2014 లేదా 2018 లలో టూ వీలర్ కూడా లేని పరిస్థితిలో బిఆర్ఎస్ లో చేరిన వాళ్లకు ఇప్పుడు విల్లాలు,ఫార్మ్ హౌజ్ లు,రేంజ్ రోవర్లు,బెంజ్ వంటి అధునాతన కార్లు,షాపింగ్ కాంప్లెక్స్ లు,బినామీ పేర్లతో వందల ఎకరాల భూములు,ఆస్తులు ఎట్లా వచ్చాయో ఆసక్తికరమైన చర్చకు దారితీస్తున్నది.

ఇక కేసీఆర్ కుటుంబం, బంధుగణం,సన్నిహితులు,వారి వంది మాగధుల సంపద అంతులేకుండా పోవడం ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతకు కారణం.అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన కుటుంబసభ్యులను అధికారం దరిదాపుల్లోకి రానివ్వడం లేదు.ఇదిలా ఉండగా ప్రాంతీయ పార్టీల వలన ప్రజలకు లాభమా?నష్టమా?అనే చర్చ చాలా కాలంగా ఉన్నది. ప్రాంతీయ పార్టీలు సాధారణంగా ఒక కులం లేదా ఒక వర్గం ప్రాతిపదికగానే ఏర్పడతాయి.ఆ పార్టీల నాయకులెపుడూ ఆ బలవంతమైన కులం లేదా వర్గాన్ని రెచ్చగొడుతూనే ఉంటారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం సమాజంలోని ఇతర బలహీన వర్గాలు లేదా అమాయక ప్రజల మనస్తత్వాన్ని తమ కుల లేదా వర్గ ప్రయోజనాల కనగుణంగా ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తుంటారన్న విమర్శలున్నవి.ఆ బలహీన వర్గాలు లేదా అమాయక ప్రజలు తమపై నిరంతరం పెత్తనం కొనసాగిస్తున్న సామాజిక వర్గాల అసలు స్వరూపాన్ని,కుటిలత్వాన్ని అర్థంచేసుకునేంత వరకు మాత్రమే ప్రాంతీయ పార్టీ పెట్టడం ప్రజలలో సంకుచిత స్వభావానికి ఊతం ఇవ్వడమేనన్న విశ్లేషణలున్నవి.ఇలా ఒక రాష్ట్రంలోనే కొన్ని కులాల పార్టీలు లేదా వర్గ సమూహాలు పెరిగిపోయి,ప్రాంతీయ ప్రయోజనాల దృష్ట్యా దేశ ప్రయోజనాలను ఆలోచించడం మానేస్తారు.సంకుచిత స్వభావాన్ని నిరోధించడనికి ప్రాంతీయ పార్టీలను దూరంగా పెట్టాలని కూడా వాదనలున్నవి. అయితే తెలంగాణ రాష్ట్ర సమితిని ఆ కోణంలో చూడడం పొరపాటు అవుతుందేమో! అరవై ఏండ్ల ప్రజల ఆకాంక్ష తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం.అందుకోసం ఏర్పడిన పార్టీ కనుక ఇతర ప్రాంతీయ పార్టీలతో పోల్చడం సరైనది కాదేమో!



- ఎస్.కే.జకీర్, సీనియర్ జర్నలిస్ట్

**ఇదిలా ఉండగా ''మాత ఫండమెంటలిజం కన్నా,ప్రాంతీయ ఫండమెంటలిజం అత్యంత ప్రమాదకరమైనది.అది ఒక ప్రాంత ప్రజల చేత మరో ప్రాంతాన్ని ద్వేషించేలా చేస్తుంది.ప్రాంతీయ ఉద్యమాలకు సమాజాన్ని సంస్కరించే లక్షణాలు ఉండవు''అని ప్రొఫెసర్ కంచె ఐలయ్య తెలంగాణ ఏర్పడక ముందే ఒక వ్యాసంలో విశ్లేషించారు. ఆరు దశాబ్దాలుగా తెలంగాణలో ఫ్యూడల్ వ్యవస్థ ఎందుకు బలహీనపడలేదని ఆయన ప్రశ్నించారు.పెట్టుబడిదారీ వర్గం ఎందుకు ఏర్పడలేదని వాపోయారు. రాష్ట్రం ఏర్పాటు అనంతరం 'సామాజిక న్యాయం' గురించి మాట్లాడాలని వాదించిన మేధావులు చివరకు ఒక కుటుంబ ప్రయోజనాలకు మాత్రమే ప్రాధాన్యమిచ్చే అవకాశాల గురించి ఐలయ్య ఆనాడే ప్రస్తావించారు. వాస్తవంగా ఆయన చెప్పినట్లే జరిగింది.**

2014 నుంచి 2023 చివరి వరకు తెలంగాణలో ఏమి జరిగిందో తెలుసుకోవడానికి గాను 'తెలంగాణ బిల్లు ఆమోదం పొందాక హైదరాబాద్ లో ఒంటెలు ,గుర్రాలపై ఊరేగి సంబరాలు చేసుకున్న దృశ్యం' నెమరేసుకుంటే సరిపోతుంది.ఈ దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టిన గాంధీ,నెహ్రూ,అంబెద్కర్ వంటి మహానుభావులు కూడా ఇలా ఊరేగలేదు. కాపిటలిజం కన్నా ఫ్యూడలిజం ఎక్కువ ప్రమాదకరం అని మావో సూత్రీకరించాడు.'విప్లవకారునికి ముందు సిద్ధాంతం ఉంటుంది.తర్వాత దాని ఆచరణ ఉంటుంది' అని లెనిన్ చెప్పాడు.కానీ దశాబ్దాల తరబడి తెలంగాణలో ఫ్యూడల్స్ కు వ్యతిరేకంగా జరిగిన నక్సలైట్ల ఉద్యమంలో వేలాది మంది యువకుల నెత్తురు ప్రవహించింది.అలాంటి విప్లవ కార్యాచరణలో పాల్గొన్న లేదా ఇచ్చిన 'మాజీ'లు కేసీఆర్ ఫ్యూడల్ పాలనను పూజించారు.ఇప్పుడు మరలా కేసీఆర్ అధికారంలోకి రావలసిందేనని కూడా వాళ్ళు కాంక్షించడం,ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తూ రచనలు చేయడం,ప్రసంగాలు చేయడం ఒక విషాద ఘట్టం.''కేసీఆర్ ఎంత తెలివైన రాజకీయ నాయకుడంటే,ప్రపంచాన్నే గడగడ లాడించిన మార్క్స్,లెనిన్,మావోలను కూడా తన గడీలో పెట్టి నయా వెట్టి చాకిరీదార్లుగా మార్చివేయగలడు'' అని పౌర హక్కుల సంఘం నాయకుడొకరు గతంలో ఒక సందర్భంలో వ్యాఖ్యానించారు.

**స్థూలంగా చెప్పాలంటే యుద్ధం వచ్చినప్పుడు హడావిడిగా సిద్ధం కావడం ఓటమికి దారితీస్తుందన్న విషయం తెలిసిన సీఎం రేవంత్ రెడ్డి 2028 ఎన్నికల కోసం ఇప్పటి నుంచే ప్రిపరేషన్ మొదలు పెట్టారు.కాంగ్రెస్ బలగాలను 'యుద్ధానికి' రెడీ చేస్తున్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు గెలవబోతున్నట్టు విశ్వాసాన్ని ప్రదర్శించడం అందులో భాగమే!**

రచనలకు ఆహ్వానం
ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.
మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp-
74369 39999

# బల్దియా సర్వసభ్య సమావేశంలో నగరాభివృద్ధి పై రచ్చ

## సమావేశం నుంచి బిఆర్ఎస్ కార్పోరేటర్ ల బైకాట్

**వరంగల్ మహా;** బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో సోమవారం నగర మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బల్దియా వ్యాప్తంగా పన్నులు పెంచే యోచనలో ప్రభుత్వం ఉందని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బడ్జెట్ అందరికీ ఆమోదయోగ్యంగా లేదని, నగరంలో చేపట్టిన అభివృద్ధి, అండర్ డ్రైనేజీ పనులు, అసంపూర్ణంగా ఉన్నాయని, ముఖ్యంగా భద్రకాళి చెరువు అభివృద్ధి పనుల్లో అవకతవకలు, భారీ అవినీతి జరిగిందంటూ బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు చర్చకు పట్టు పట్టగా ఈ అంశాలపై మేయర్ తో సహా అధికార పార్టీ నేతలు పూర్తి వివరణ ఇవ్వ లేదంటూ భారాస డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం తో పాటు కార్పొరేటర్లు కౌన్సిల్ సభ ను మధ్యలోనే బైకాట్ చేసారు. అనంతరం నగర మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో ప్రవేశపెట్టిన 23 ఎజెండా అంశాల రూ.139.29 కోట్ల అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది.

**నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ మహా నగర సమగ్రాభివృద్ధి కోసం కనివిని ఎరుగని రీతిలో నిధుల మంజూరు చేస్తున్నారని తెలిపారు. కౌన్సిల్ సమావేశంలో పెద్దఎత్తున రూ. 139.29 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం తెలపడం జరిగిందన్నారు. అందులో ముఖ్యమైనవి సాధారణ నిధులు (జనరల్ ఫండ్స్) ద్వారా రూ.62.15 కోట్లతో అంచనాలు రూపొందించి, డివిజన్కు రూ.50 లక్షల చొప్పున రూ.33 కోట్లు, ఇతర పనులకు రూ.24.05 కోట్లు, హంటర్రోడ్ 12 మోరీల కూడలి అభివృద్ధికి రూ.2 కోట్లు, రూ.2 కోట్లు వీధి దీపాలకు, రూ. 15వ ఆర్థిక సంఘం ద్వారా రూ.18.18 కోట్లు ఖర్చు చేయనున్నా



మని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన స్టాంపు డ్యూటీ నిధుల ద్వారా కొత్తగా అభివృద్ధి పనులు ప్రతిపాదించడం జరిగిందని, రూ.41.56 కోట్లు డివిజన్లకు, భద్రకాళి చెరు వులో మ్యూజికల్ లైటింగ్కు రూ.13.50 కోట్లు, అమృత్ 2.0 పథకం ద్వారా రూ.14 కోట్ల ఎస్సీఎం నిధులలో రూ.6 కోట్లతో ఆస్తి పన్ను అసెస్మెంట్లపై సర్వే, రూ.4 కోట్లతో స్మార్ట్ నీటి సరఫరా యంత్రాలు, రూ.4 కోట్లతో నిల్వ వ్యర్థాల శుద్ధీకరణకు కేటాయించడం జరిగిందని తెలిపారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పేద మధ్యతరగతి వర్గాల సొంతింటి కల సాకారం చేసిన సీఎం శ్రీ.రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. వరంగల్ మహా నగరంలోని 66 డివిజన్లో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజలు, నిర్మాణ పనులు చేస్తుంటే చాలా సంతోషంగా ఉంది. గ్రేటర్ వరంగల్ పరిధిలో సుమారు 8 వేల పై చిలుకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిన ముఖ్యమంత్రికి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి, జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న శాసన సభ్యురాలు కొండా సురేఖ, అలాగే పంచాయితీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) , గౌరవ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రానున్న రోజుల్లో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తామని అలాగే రేషన్ కార్డులు మంజూరు చేయుటకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని నాలుగు ఏళ్ళ మన పాలకవర్గం పదవీకాలం మీ అందరి సహకారంతో దిగ్విజయంగా పూర్తయిందని ఇక మిగిలిన ఏడాదిలో నగరంలోని 66 డివిజన్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు అందరూ కలసికట్టుగా పనిచేద్దామని ప్రతి డివిజన్ కు 50 లక్షల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందన్నారు. హన్మకొండ ప్రాంతంలో కీలకమైన నయీంనగర్ నాలా విస్తరణ, అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి కావడం వల్ల ఈ ఏడాది కొంత ముంపు బెడద ఉండదని భావిస్తున్నాను. వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో 45 లోతట్టు ప్రాంతాలను గుర్తించి, కాలనీలు ముంపునకు గురికాకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరిగింది. గ్రేటర్ వరంగల్ లోని 35 నాలాల్లో పూడికతీత తీయడం జరిగింది. ప్రతి డివిజన్ కు వారానికి రెండు రోజులపాటు జెసిబి కేటాయించి అసిస్టెంట్ ఇంజనీర్ సమక్షంలో నాలాల్లో పూడికతీత వంటి అత్యవసర పనులు చేపట్టడం జరుగుతున్నది. మహా నగరంలోని 66 డివిజన్లో 340 ప్రధాన అంతర్గత డ్రైనేజీలలో కూడా పూడికతీత పనులు చేపట్టడం జరిగింది.

# వాణిజ్య సముదాయాల కార్మికులను దోచుకునే జీవోను రద్దు చేయాలి

## సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్

**ఆదిలాబాద్, మహా:** వాణిజ్య సముదాయాల్లో పని చేస్తున్న కార్మికుల పనిదినాన్ని 8గంటల నుండి 10 గంటలకు పెంచుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 282 జీవోను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ డిమాండ్ చేసారు. కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన నిర్వహించి జీవో ప్రతులను చింపివేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వాణిజ్య సముదాయంలో పనిచేస్తున్న కార్మికుల శ్రమను దోచుకోవడం కార్పొరేట్లకు, యాజమాన్యాలకు అనుకూలంగా కార్మికుల పని దినాన్ని ఎనిమిది గంటల నుండి 10 గంటలకు పెంచిందని తెలిపారు. పని గంటల పెంపు కార్మికుల శ్రమను దోచుకోవడానికి అవకాశాన్ని కల్పించడమే అవుతుందని పేర్కొన్నారు. కానీ ఇదే సందర్భంలో వాణిజ్య సముదాయంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు వసతుల కల్పన ఇతర సమస్యల పరిష్కారం గురించి ప్రభుత్వం ఆలోచించకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వానికి కార్మికుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని ప్రదర్శిస్తున్నదని వివరించారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ లో పనిచేస్తున్న కార్మికులకు చెల్లించాల్సిన వేతనాలను ఇప్పటివరకు సవరించకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికీ



షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ కార్మికులు అతి తక్కువ వేతనాలు పొందుతూ ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. వెంటనే కార్మికులకు చెల్లించాల్సిన కనీస వేతన జీవోలను సవరించి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ కనీస వేతనం రూ.26 వేలు చెల్లించేలా ఆదేశాలు జారీ చేయాలని జీవో నెంబర్ 282ను వెంటనే రద్దు చేయాలని స్పష్టం చేశారు. లేనిపక్షంలో కార్మిక సంఘాలు ఐక్యంగా కార్మిక లోకాన్ని కదిలించి అసెంబ్లీని సెక్రటేరియట్ను ముట్టడిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జే దళిత్, జగన్ సింగ్,సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రేసు సురేందర్, పందుగ పొచ్చన్న,రమాకాంత్, చంద్రశేఖర్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు



# వినతులు సకాలంలో పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ రాజర్శి షా

**ఆదిలాబాద్, మహా:** ప్రజల నుంచి వచ్చే వినతులను ఆయా శాఖల అధికారులు సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్శి షా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో కలిసి ఫిర్యాదులు స్వీకరించారు. 91అర్జీలు రాగ పరిష్కరించడంలో జాప్యం లేకుండా వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని పేర్కొన్నారు. స్కూల్స్, అంగన్వాడీలు, ఫర్టిలైజర్ దుకాణలు, హాస్టల్స్, ఆసుపత్రులు తదితర వాటిని క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలించాలని తెలిపారు. ముఖ్యంగా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, డిన్నర్ తదితర వాటిని చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలదేవి, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా,ఆర్ డీ ఓ వినోద్ కుమార్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేపటి బంద్ కు సీపీఎం సంపూర్ణ మద్దతు

**ఆదిలాబాద్, మహా:** కేంద్ర కార్మిక సంఘాలు ఈ నెల 9న తలపెట్టిన దేశ వ్యాప్త గ్రామీణ బంద్ కు సీపీఎం జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ఇస్తోందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ ఒక ప్రకటనలో తెలిపారు. బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు లాభాలు తెచ్చిపెట్టే విధంగా కార్మిక చట్టాల స్థానంలో లేబర్ కోడ్లను తెచ్చిపెట్టిందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని బడా బాబులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తోందని పేర్కొన్నారు.



# కాటమయ్య రక్షా కిట్ల ద్వారా ప్రమాదాల నివారణ

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, మహా :** కాటమయ్య రక్షా కిట్ల ద్వారా గీతా కార్మికులకు 80 శాతం ప్రమాదాల నివారణ జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ పురుషోత్తం లతో కలిసి గౌడ కులస్తులకు కాటమయ్య రక్షా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం గౌడ కులస్తుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కాటమయ్య రక్షా కిట్లను పంపిణీ చేస్తుందని తెలిపారు. కాటమయ్య రక్షా కిట్ల ద్వారా 80 శాతం వరకు ప్రమాదాలు తగ్గాయని వెల్లడించారు. కాటమయ్య రక్షా కిట్లపై శిక్షణ పూర్తి చేసుకున్న 19 మంది గౌడ కులస్తులకు కిట్లను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. గౌడ కులస్తులు కాటమయ్య రక్షా కిట్లను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆబ్కారీ మద్య నిషేధ శాఖ సి.ఐ. సమ్మయ్య, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సురేష్, నరేష్, శ్రీధర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రిమ్స్ పర్యవేక్షణకు అధికారుల నియామకం

**ఆదిలాబాద్, మహా:** ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో మరింత మెరుగైన సేవలు, నిరంతర పర్యవేక్షణ కోసం అధికారులను నియమించారు. రిమ్స్ జనరల్ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ గా అసిస్టెంట్ ప్రొఫెసర్ దీపక్ పుష్కర్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ గా అసిస్టెంట్ ప్రొఫెసర్ బండారి నరేందర్ ను నియమిస్తూ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. అదే విధంగా రిమ్స్ జనరల్ ఆసుపత్రి ఆర్ఎంఓ లుగా సాయి ప్రసూన్, వసంత్ రావు, కృష్ణప్రసాద్ లను, సూపర్ స్పెషాలిటీ ఆర్ఎంఓగా చంపత్ రావు ను నియమించినట్లు డైరెక్టర్ వెల్లడించారు.



# నానో యూరియాతో సత్ఫలితాలు

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ మహా;** వ్యవసాయ రంగంలో నానో యూరియాతో సత్ఫలితాలు పొందవచ్చని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. సోమవారం వరంగల్ జిల్లా సంగెం మండలం గవిచర్ల గ్రామంలో వ్యవసాయ శాఖ ఇఫ్కో సంయుక్త ఆధ్వర్యంలో నానో యూరియా ప్లస్ మరియు నానో డి ఏ పి పై జరిగిన అవగాహన సదస్సులో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో డ్రోన్ ద్వారా నానో యూరియా ద్వారా పొలాల్లో వేస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో నానో యూరియా విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నదని అన్నారు. రైతు శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని నానో సాంకేతికత పరిజ్ఞానంతో మొట్టమొదటిసారిగా యూరియాను ద్రవ రూపంలో తీసుకువచ్చిన ఘనత ఓ భారతీయుడిని ఇది దేశానికే గర్వకారణం అన్నారు. సత్వర ప్రయోజనం అందించే నానో యూరియా గురించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. నానో యూరియా వాడకం పై రైతులకు అవగాహన కల్పించుటకు వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలతో సమావేశాలు నిర్వహించాలన్నారు. రైతు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి నానో యురియాను ఎలా ఉపయోగించాలో రైతులకు ప్రత్యక్షంగా చూపించాలన్నారు. నానో యూరియా వాడకం వల్ల అధిక దిగుబడి, ఖర్చు తగ్గడం, భూసార పరిరక్షణ, పర్యావరణహితం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, మండల వ్యవసాయ అధికారులు, ఇఫ్కో ప్రతినిధులు పాల్గొన్నారు .

# 10 గంటల పని విధానాన్ని రద్దు చేయకుంటే ఆందోళనలు తప్పవు

## మంచిర్యాల కార్మిక జేఏసీ నాయకుల హెచ్చరిక

**మంచిర్యాల, మహా :** 10 గంటల పని విధానాన్ని తెలంగాణ రేవంత్ రెడ్డి సర్కార్ రద్దు చేయకుంటే ఆందోళనలు తప్పవని మంచిర్యాల కార్మిక సంఘాల జేఏసీ నాయకులు హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా సోమవారం కార్మిక సంఘాల నాయకులు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల జే.ఏ.సీ నాయకులు డి బ్రహ్మానందం (ఐఎఫ్టియు) రంజిత్ (సిఐటియు) దేవరాజ్ (టియుసిఐ) పొలు (ఏఐటియుసి) సంఘాల నాయకులు మాట్లాడుతూ ఒకవైపు భాజపా కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను కుదించి కార్మిక హక్కులకు విఘాతం కలిగిస్తుంటే అదే దారిలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా పయనిస్తుందని ఆరోపించారు. గతంలో 12 గంటల నుండి 18 గంటల పని విధానం అమలులో ఉంటే యావత్ కార్మికులు అమెరికా లోని చికాగో నగరంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేసి 8 గంటల పని విధానాన్ని తెచ్చుకోవడం జరిగిందని చెప్పారు. 134 సంవత్సరాల చరిత్ర కలిగిన హక్కును నేడు భాజాపా, కాంగ్రెస్ పార్టీలు కాలరాయడం తగదని



హితోవు పలికారు. ఎనిమిది గంటల పనికి బదులు 12 గంటల పని విధానాన్ని తీసుకురావడం కోసం కార్మిక చట్టాలను మార్చడం సరికాదని ధ్వజమెత్తారు. నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం షాపింగ్ మాల్స్ లలో పెద్ద, కాంప్లెక్స్, దుకాణ సముదాయాల లలో పనిచేసే కార్మికులు 10 గంటల పని చేయాలని వారానికి 48 గంటలు పని చేస్తేనే ఓ.టి వర్తిస్తుందని సర్కులర్ విడుదల చేయడం తగదని అన్నారు. తక్షణమే ఆ సర్కులర్ ను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలా రద్దు చేయని పక్షంలో కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, భగత్ రాజేష్, శేఖర్, (ఐ ఎఫ్ టి యు) ప్రకాష్, రాజేష్, ( సి ఐ టి యు) సదానందం ( టి యు సి ఐ) తదితరులు పాల్గొన్నారు.



# భక్తి శ్రద్దలతో మొహర్రం వేడుకలు

**ఆదిలాబాద్, మహా:** జిల్లావ్యాప్తంగా మొహరం పండగ వేడుకలను భక్తి శ్రద్ధల నడుమ జరుపుకుంటున్నారు. వేడుకల్లో భాగంగా సోమవారం హస్సేన్ హుస్సేన్ దేవస్థానాలు భక్తులతో కిట కిట లాడాయి. పట్టణంతో పాటు ఆయా గ్రామాల్లోని సవారి బంగ్లాల వద్ద భక్తుల కొలహలం నెలకొంది. గుండం ఆటలు, సవార్ల ఊరేగింపుల నడుమ ఉత్సాహంగా మొహరం వేడుకలను జరుపుకున్నారు. సవారి బంగ్లలను దర్శించుకున్న భక్తులు మొక్కలు చెల్లించుకున్నారు. పట్టణంలోని తిర్పెల్లి, బొక్కల గూడ, శాంతి నగర్, దస్నాపూర్ తదితర కాలనీలలో సవార్ల ఊరేగింపు కోలాహలంగా సాగింది. డప్పు చప్పుల్ల నడుమ యువత కేరింతలు కొడుతూ సవార్లను ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. గుండం ఆటలు ఆడుతూ సందడి చేశారు. భారి సంఖ్యలో హాజరైన భక్తుల నడుమ సవార్ల ఊరేగింపు చేపట్టారు. దీంతో ఎటు చూసినా సందడి వాతావరణం కనిపించింది.

# ఈ నెల 9 నుంచి ఆటో ఛార్జీల పెంపు

**ఆదిలాబాద్, మహా:** పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా లోకల్ లో ఈనెల 9 నుంచి ఆటో చార్జిలను రూ. 40 రూపాయల నుంచి రూ. 50కి పెంచుతున్నామని ఆదిలాబాద్ ఆటో యూనియన్ అధ్యక్షుడు జె.దళిత్ తెలిపారు. సోమవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జూలై 9న నిర్వహించే సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంద్ ఆటో డ్రైవర్లు, యాజమానులు పాల్గొనాలని కోరారు.

# ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ మహా;** వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి , జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిఆర్డిఓ కౌసల్యాదేవి,ఆర్డీవోలు వరంగల్ సత్యపాల్ రెడ్డి, నర్సంపేట ఉమారాణి లు పాల్గొని ప్రజలనుండి దరఖాస్తులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ త్వరగా పరిష్కరించాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణిలో మొత్తం 78 దరఖాస్తులు రాగా ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించినవి 37, కలెక్టరేట్ కు 6, జిల్లా పంచాయతీ శాఖకు సంబంధించిన 6 దరఖాస్తులు, మిగతా శాఖలకు సంబందించిన దరఖాస్తులు 29 స్వీకరించామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో స్వీకరించిన దరఖాస్తులను ప్రాధాన్యతా క్రమంలో పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఖాదీ కార్మికులను ప్రోత్సాహించుటకు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా ఖాదీ వస్త్రాలు ధరించి హాజరు కావాలన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల జీవన భృతి పెంపొందించుటకై స్టాల్స్ ఏ



ర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులు ఆయా స్టాల్స్ సందర్శించి వస్తు సామాగ్రి, తినుబండారాలను కొనుగోలు చేసినచో స్వయం సహాయక సంఘాలను ప్రోత్సాహం కల్పించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

**గోడ పత్రి ఆవిష్కరణ**

జియం ఇండస్ట్రియల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేయింజ్ తెలంగాణ గోడ పత్రికను జిల్లా కలెక్టర్ చే ఆవిష్కరించ డమైనది. ఈ కార్యక్రమం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, డిబిసిడివో పుష్పలత, కలెక్టరేట్ పరిపాలన అధికారి విశ్వప్రసాద్ వరంగల్, ఖిలా వరంగల్ తహసిల్దార్లు ఇక్బాల్,నాగేశ్వర్ రావు, సంబంధిత శాఖల అధికారుల తో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విషం చిమ్మే ఫార్మాసిటీ వద్దని రైతుల పక్షాన నిలబడ్డా..

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** ఫార్మాసిటీ ఏర్పాటు కోసం భూములు ఇచ్చిన రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. సోమవారం కందుకూరు మండలంలోని మీర్ ఖాన్ పేట్ రెవెన్యూ పరిధిలో ఫార్మా రైతుల కోసం కేటాయించిన ప్లాట్లను, డ్రా పద్ధతి ద్వారా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, ఫ్యూచర్ సిటీ అథారిటీ చైర్మన్ శశాంకతో కలిసి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... విషం చిమ్మే ఫార్మాసిటీ వద్దని తాను మొదటి నుంచి రైతుల పక్షాన నిలబడి పోరాటం చేశానని ఆ పోరాట ఫలితంగా కాలుష్యం వెదజల్లే ఫార్మాసిటీ కాకుండా గ్రీన్ ఫార్మసిటిని ఏర్పాటు చేసుకున్నామన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి సాధిస్తుందని ఇక్కడి భూములు బంగారం కంటే విలువైనవిగా మారుతాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోర్త్ సిటీ ద్వారా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారని దేశంలోనే అతిపెద్ద సిటీ గా పూర్తిగా ఈ ప్రాంతం అవతరిస్తుంది. ఈ ప్రాంతం నుంచి రేడియల్ రోడ్డు వెళుతున్నందున ఫార్మా రైతుల కోసం ఏర్పాటుచేసిన లేఔట్ లో



ధరలు పెద్ద ఎత్తున పెరిగే అవకాశాలు ఉన్నాయని, రైతులు తక్కువ ధరలకు ప్లాట్లు అమ్ముకోవద్దని ఆయన రైతులకు సూచించారు. అలాగే ఫార్మాసిటీ కోసం గత ప్రభుత్వం సేకరించిన 2500 ఎకరాల పట్టా భూముల రైతులను కూడా త్వరలో పిలిపించి వారితో మాట్లాడి ఒప్పించి మెప్పిస్తామని అన్నారు. రైతుల కోరుకునే విధంగా పరిహారం అందిస్తామని ఆయన తెలిపారు. *నిషేధిత జాబితాలో ఉన్న పట్టా భూముల రైతులకు కూడా అన్ని రకాలుగా న్యాయం చేస్తామని గిట్టని వారు చేస్తున్న విషప్రచారాన్ని నమ్మవద్దని రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుదన్నుగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం, కందుకూరు ఆర్డీవోలు అనంత రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, డీసీపీ సునీత రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# నోట్ పుస్తకాలు పంపిణీ

**మందమర్రి, మహా :** ఒర్రెగడ్డ ప్రభుత్వ బాలుర పాఠశాలలోనివిద్యార్థులకు సోమవారం లింగయ్య స్వచ్ఛంద సంస్థ నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, ఎంఈఓ దత్తు ప్రసాద్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు దివంగత అసోసియేట్ లింగయ్య స్వచ్ఛంద సంస్థ నోట్ పుస్తకాలు, పెన్నులను అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజశేఖర్, పాఠశాల హెచ్ఎం పద్మజ, స్వచ్ఛంద సంస్థ సభ్యులు గజ్జల రామ్ చందర్, రామ్ వెంకటేశ్వర్లు, చిలుముల శ్రీనివాస్, గుడ్ల రమేష్, మద్దెల విజయ్, బీమ్ పుత్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి ఆత్మహత్య

**మందమర్రి, మహా :** మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధి రామన్ కాలనీలో సోమవారం కటకం శ్రీనివాస్ (45) అనే వ్యక్తి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు స్థానిక ఎస్సై రాజశేఖర్ తెలిపారు. గతంలో మృతుడు శ్రీనివాస్ లారీ డ్రైవర్గా పనిచేసే వాడని తెలిపారు. అతడికి 15 సంవత్సరాల క్రితం ఒక ప్రమాదంలో జరిగి తీవ్రంగా గాయపడ్డాడని వివరించారు. కాగా అప్పటి నుండి శారీరకంగా ఏ పనీ చేసుకోలేని పరిస్థితిలో ఉండటంతో పాటు, తీవ్రమైన మానసిక వేదనతో మద్యానికి బానిసయ్యాడని వెల్లడించారు. ఈ క్రమంలో సోమవారం ఇంట్లో ఎవరూ లేనిలో ఉరి వేసుకుని ఆత్మహత్య కు పాల్పడినట్లు మృతుని భార్య కటకం రమ్య ఫిర్యాదు ఇచ్చినట్లు చెప్పారు. మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మందమర్రి ఎస్సై రాజశేఖర్ తెలిపారు.



# అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, మహా :** ఆదివాసీలు, ఇతరులు అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో మంచిర్యాల డి.సి.పి. ఎ భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, మంచిర్యాల, బెల్లంపల్లి, జైపూర్ ఎ.సి.పి.లు ప్రకాష్, రవికుమార్, వెంకటేశ్వర్లు, తహశిల్దార్లు, అటవీ శాఖ రేంజ్ అధికారులతో అటవీ భూముల ఆక్రమణల నిరోధంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిధిలో అటవీ భూములను ఎవరైనా అక్రమంగా ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆక్రమణదారులను నిర్మూలించేందుకు పోలీసులు, రెవెన్యూ, అటవీ శాఖ అధికారులతో జిల్లా టాస్క్ ఫోర్స్ టీమ్ ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.



అటవీ చట్టాలను ఉల్లంఘించి అటవీ భూముల ఆక్రమణ ఎవరైనా పాల్పడితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.

# ప్రహరీ క్లబ్ ఏర్పాటు చేయాలి

**ఆదిలాబాద్, మహా :** విద్యాశాఖ కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో మాదకద్రవ్యాల నిరోధించుటకు ప్రహరీ క్లబ్ లను ఏర్పాటు చేయాలని జవహర్ బాల్ మంచ్ స్టేట్ కో ఆర్డినేటర్ షేక్ షబానా కోరారు. ఈ మేరకు సోమవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుడిపల్లి నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ రాజర్శి షా కు వినతిపత్రం అందజేశారు. 6వ నుండి 10వ తరగతి వరకు ప్రహరీ క్లబ్ కమిటీ ని ఎన్నుకోవాలన్నారు.





## మహాదేవపూర్ మండలంలో సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**కాటారం, మహా:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్లోని మహదేవ పూర్మండలంలో సోమవారం సబ్ కలెక్టర్ మయాంక్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. మహాదేవపూర్ లోని సామాజిక ఆసుపత్రి ఆకస్మిక తనిఖీచేశారు. కాళేశ్వరం లోని సర్వే నెంబర్ 129 లో నూతన బస్టాండ్ ఏర్పాటు కొరకు స్థల పరిశీలన చేశారు. కాళేశ్వరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మహాదేవపూర్ లోని మండల విద్యా వనరుల కేంద్రం సందర్శించారు.మెడికల్ సిబ్బంది, ఉద్యోగుల,ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ లను తనిఖీ చేశారు. అక్కడి మౌలిక సదుపాయలపై విద్యార్థుల హాజరు, ఎస్ ఎస్ సి ఫలితాల పై ఆరా తీశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామారావు,డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ, ఎం ఈ ఓ పాల్గొన్నారు.

## రేపు జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

### కార్మిక సంఘం ఉపాధ్యక్షులు తమ్మినేని వీరభద్రం



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మిక, కర్షకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. ప్రజా సంఘాల పోరాట వేదిక సమక్షంలో, ఇబ్రహీంపట్నం సిఐటియు మండల కన్వీనర్ సిహెచ్ బుగ్గరాములు ఆధ్వర్యంలో సోమవారం జిల్లా స్థాయి సమావేశం ఇబ్రహీంపట్నం పాషా, నరహరి స్మారక కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ... కార్మికులు పోరాడి సాధించిన 29 కార్మిక చట్టాలను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ లేబర్ కోడ్స్ ద్వారా కార్మికులకు తీవ్ర నష్టం కలిగిస్తుందన్నారు. ఉద్యోగ భద్రతకు విఘాతం కలుగుతుంది. 8గంటల పని దినాలను 12 గంటలకు పెంచడం సరికాదు. కనీస వేతనాలు పెరిగిన ధరలకు అనుగుణంగా ఇవ్వాలి. ఈఎస్, ఐపీఎఫ్ సౌకర్యాలు కల్పించకుండా కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారు. రైతులకు కనీసం మద్దతు ధర అమలు చేయాలి. ఢిల్లీలో రైతుల చేసినా పోరాటానికి దిగివచ్చిన కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనికి నిధులు కేటాయించాలి. 200 రోజుల పని దినాలు పెంచి 600 కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశానికి అన్నం పెట్టే వ్యవసాయ కూలీలకు కూలి వేతన చట్టాలు తీసుకురావాలన్నారు. మోడీ అధికారం లోకి వచ్చిన తర్వాత మహిళలపై అత్యాచారాలు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టడంలో తగిన చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి ఇచ్చిన హామీలు అమలు కావడం లేదు. ప్రతి మహిళకు 2500 మహిళా సాధికారిక అమలుకు నోచుకోవడం లేదు. కళ్యాణ లక్ష్మికి, గృహలక్ష్మి నిధులు కేటాయించాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా ప్రవేటు సంస్థలకు కట్టబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మతాల మధ్య విద్వేషాలు పెంచి కేంద్ర ప్రభుత్వం తమ పబ్బం గడుపుకుంటుందన్నారు. కార్మికులకు, కర్షకులకు నష్టం కలిగించే ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టే విధంగా జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు, కర్షకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, ప్రజా సంఘాల నాయకులు పగడాల యాదయ్య ,చంద్రమోహన్, మధుసూదన్ రెడ్డి, కందుకూరి జగన్, సుమలత, కవిత, ప్రకాష్ కరాత్, శంకర్, పంది జగన్, గణేష్, విజయమ్మ, సామేల్, ప్రణయ్, నరసింహ, అంజయ్య, రామచందర్, జంగయ్య, ఎల్లేశ, సప్ప తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గవర్నర్ ను మర్యాద పూర్వకంగా కలసిన వరంగల్ సీపీ



**హన్మకొండ మహా;** కాకతీయ విశ్వవిద్యాలయంలో సోమవారం నిర్వహించే స్నాతకోత్సవానికి పాల్గొనేందుకు సోమవారం కాజీపేట నిట్ కళాశాల అతిధి గృహానికి చేరుకున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసింగ్ పని తీరును గవర్నర్ సీపీని అడిగి తెలుకున్నారు.

## ఫార్మా రైతులు ప్లాట్లను అమ్ముకోవద్దు

### జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** పారదర్శకంగా, వంద శాతం హక్కులతో ప్రభుత్వం ఫార్మా రైతులకు ఇంటి స్థలాలను అందజేస్తుందని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన రైతులకు ఇంటి స్థలాలను అందించాలని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాత్మకమైన కార్యక్రమాన్ని, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సమక్షంలో నిర్వహించిన కార్యక్రమానికి, టీజీఐఐసీ యం.డీ. కె.శశాంక్, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి హాజరై, జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డితో కలిసి రైతులకు ఇంటి స్థలాలు అందజేయడం జరిగింది.

**లాటరీ పద్ధతిలో ఇంటి స్థలాల కేటాయింపు....**

కందుకూరు మండలం మీర్ఖాన్ పేట్ రెవెన్యూలో ఏర్పాటు చేసిన లేఅవుట్లో యాచారం, కందుకూరు మండలాల పరిధిలోని 7 గ్రామాలకు చెందిన భూ నిర్వాసితులకు, సోమవారం లబ్దిదారులైన వాళ్ల చేతుల మీదుగా లాటరీ టోకెన్ తీయించి తద్వారా ప్లాట్లను కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అన్ని సదుపాయాలతో లేఅవుట్ను రూపొందించి ప్రభుత్వం రైతులకు విలువైన స్థలాలను అందిస్తుందని, అదే విధంగా రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వమే అన్ని ఖర్చులు భరిస్తూ రిజిస్ట్రేషన్ సైతం చేసి ఇస్తుందని తెలిపారు. ఇదే లేఅవుట్ నుంచి భవిష్యత్తులో రేడియల్ రోడ్డు వస్తోందని, రైతులు ఎవరూ ప్లాట్లను అమ్ముకోవద్దని కలెక్టర్ సూచించారు. అనంతరం కలెక్టర్ అక్కడే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. మొదటి రోజు 670 మంది రైతులకు లాటరీ ద్వారా ప్లాట్లను కేటాయించారు. ఈ ప్లాట్ల కేటాయింపు కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, ఆర్డీఓలు జగదీశ్వర్ రెడ్డి, అనంతరెడ్డి, డీపీఓ సురేష్ మోహన్, మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో గ్రామాలు ముందుకు సాగాలి

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్ మహా ;** శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామంలో మాజీ జడ్పిటిసి నిరటి తన్విరాజ్, మాజీఎంపీటీసీలతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సోమవారం సుమారు రూ.2 కోట్ల నిధులతో నూతన అభివృద్ధి పనులను ప్రారంభించారు. సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న గ్రామపంచాయతీ భవనం, అంగన్వాడి భవన నిర్మాణం, గ్రామంలోని వివిధ బస్తీలలో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ అభివృద్ధిలో ఇతర గ్రామాలతో పోటీపడాలన్నారు. మౌలిక వసతుల కల్పనలో ఇతర గ్రామాలతో పోటీపడుతూ అభివృద్ధి పథంలో పాలమాకుల గ్రామం ముందుకు సాగాలన్నారు. గ్రామ నాయకులు అభివృద్ధికి సహకరించి పాలమాకుల గ్రామాన్ని శంషాబాద్ మండలంలోని దిక్సూచిగా నిలపాలన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న గ్రామ పంచాయతీ భవనాన్ని నేడు శంకుస్థాపన చేశాము. గ్రామానికి కావలసిన అభివృద్ధి కార్యక్రమాలతో గ్రామ నాయకులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి పరచడానికి తన వంతుగా ముందుంటానన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్వో రవీందర్ దత్, ఎంపీడీవో మున్ని , ఎంపీ ఓ, పంచాయతి కార్యదర్శి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణ, సొసైటీ చైర్మన్ శ్రవణ్ గౌడ్, వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కృష్ణ గౌడ్,నిరటి రాజు, రవి నాయక్, శ్రీనివాస్, కోటేశ్వర్ గౌడ్, మహేందర్ ముదిరాజ్, జిల్లా ఆనంద్, ప్రభాకర్ యాదవ్, అశోక్, హోమ్లా నాయక్, శ్రీకాంత్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషిచేయాలి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

**భూపాలపల్లి, మహా :** ప్రజల సమస్యలు పరిష్కరించడానికి పోలీసు అధికారులు కృషి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా ఎస్పీ వివిధ రకాల సమస్యలతో వచ్చిన 18 మంది బాదితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భాధితుల సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి, బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. జిల్లాలోని పలు కేసుల విచారణలో జాప్యం జరగకుండా వీలైనంత త్వరగా పరిష్కరించాలని, ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా, పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ వారి సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించుకోవాలనీ పేర్కొన్నారు.

## సోమవారం ప్రజావాణికి 62 ఫిర్యాదులు

### జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు వెంటనే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ - 29, ఇతర శాఖలకు - 33, మొత్తం 62 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహాశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థలలో ప్రాతినిత్యం కల్పించాలి!

### ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్షులు అశాన్నగారి భుజంగారేడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** మంచాల మండల కేంద్రంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రంగారెడ్డి జిల్లా రౌండ్ టేబుల్ సమావేశం అశాన్నగారి భుజంగారేడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో సుమారు 43.02 లక్షల మంది వికలాంగులు జీవిస్తున్నారు. వీరిలో 24.85 లక్షల మంది చేయూత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నా ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయి. పెన్షన్లు మంజూరు కాకపోవడం వల్ల తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వికలాంగుల కార్పొరేషన్ను బలోపేతం చేయాలని, ప్రతి జిల్లాలో టీసీపీసీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టాల్లో సవరణలు చేసి, స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించేలా ప్రత్యేక చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదించాలని డిమాండ్ చేశారు. తమిళనాడు, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో ఇప్పటికే అలాంటి చట్టాలు అమల్లో ఉన్నాయని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా తక్షణమే చట్టం చేసి వికలాంగుల రాజకీయ హక్కులను పరిరక్షించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్‌పీఆర్‌డీ స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జర్కోని రాజు, ఎన్‌పీఆర్‌డీ నేతలు అశ్వాల బాలరాజు, కాలే మల్లయ్య, గ్యార బాష, యాదమ్మ, చిర దశరథ, దానయ్య, అలివేలు, చిర సత్తయ్య, బుస్సు పాండురంగారెడ్డి పాల్గొన్నారు.

## అక్రమ రవాణాను అరికట్టాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి, మహా :** ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో రెవెన్యూ, టిఎస్ఎండిసి, ఇరిగేషన్, పోలీస్, రవాణా, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, భూగర్భ జల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందని తెలిపారు. ఉచిత ఇసుక రవాణాలో అక్రమాలకు తావు లేకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని ఇసుక రీచ్ లను గుర్తించి జియో ట్యాగింగ్ చేయాలని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్న లబ్ధిదారులకు ఇసుకను అందించేందుకు రవాణా జరిగే కిలోమీటర్ల దూరాన్ని బట్టి రవాణా ఛార్జీలను నిర్ణయించాలని తెలిపారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఇసుక రీచ్ ల అనుమతుల కోసం నివేదికలు అందించాలని అధికారులకు సూచించారు. అనంతరం మన ఇసుక వాహనం మొబైల్ యాప్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను అధికారులతో కలిసి పరిశీలించి మన ఇసుక వాహనం అనే మొబైల్ యాప్ తీసుకురావడం వల్ల కలిగే ప్రయోజనాలను అధికారులతో చర్చించారు.

**వారం రోజులు మహిళా శక్తి సంబరాలు**

మహిళా శక్తి సంబరాలు కార్యక్రమాలు వారం రోజులు పాటు జరపాలని నిర్ణయించారని, మహిళా శక్తి సంబరాలు మహిళల నైపుణ్యాలను ప్రదర్శించే అద్భుత వేదిక అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధనకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణతో మహిళా సాధికారతకు దోహదపడుతుందని తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో మహిళా స్వయం సహాయక మహిళలకు వ్యాపారాలు నిర్వహణ, ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. అందులో సెర్ప్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు మహిళలు సాధించిన ప్రగతి మరియు మహిళా శక్తి కార్యక్రమంలో ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి వివిధ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఫిష్ ఔట్ లెట్, మహిళా శక్తి, బస్సులు, సౌర శక్తి ప్లాట్లు ద్వారా విద్యుత్ సరఫరా, పెట్రోల్ బంకులు, వ్యవసాయ పనిముట్లు, పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్స్ తయారు, అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మతులు మొదలగు కార్యక్రమాలను మహిళల ద్వారా అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళల సాధికారత అన్ని సమావేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మహిళలను చైతన్యం చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డీఓ బాల కృష్ణ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ముదురుకోళ్ల సరిత,, పాల్గొన్నారు.



## ప్రజల పక్షాన ప్రశ్నిస్తే అరెస్టులా...?

### జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** ప్రజల పక్షాన, ప్రజల గొంతుకై ప్రశ్నిస్తే పోలీసులచే అరెస్టు చేయిస్తారా అంటూ బిజెపి నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు అన్నారు. అమ్రాబాద్ మండలం మున్ననూర్ గ్రామానికి, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వస్తున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులను అమ్రాబాద్ పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. ఈ అరెస్టుకు నిరసనగా పోలీస్ స్టేషన్ ముందు బయటాయించి ధర్నా చేపట్టారు. బిజెపి నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ప్రజల పక్షాన ప్రజల గొంతుకై ప్రశ్నిస్తే అరెస్టు చేయడం హేయమైన చర్య అని తెలిపారు. రాష్ట్రంలోని పేదలకు ఇచ్చే ఇందిరమ్మ ఇండ్లలో కేంద్రం, రాష్ట్రం వాటా ఎంతనో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్వేత పత్రం విడుదల చేసి ప్రజలకు తెలియజేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఇండ్లలో పారదర్శకత ఉండాలని నిరుపేద కుటుంబాలకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాబోయే రోజుల్లో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి అమ్రాబాద్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్, జిల్లా నాయకులు నోముల శంకర్ గౌడ్, బాత్క అరవింద్ యాదవ్, నోముల అంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల పరిషత్ సమావేశం



**కాటారం, మహా :** మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 11:30 గంటలకు మండల పరిషత్ ప్రత్యేక అధికారి అధ్యక్షతన సమావేశం జరుగుతుందని ఎంపీడీవో అడ్డూరి బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు,పంచాయితీ కార్యదర్శు లు సమీక్షా సమావేశంనకు అందరూ సకాలంలో హాజరుకావాలని తెలిపారు. 1. రాబోవు వర్షాకాల వరదల నివారణ చర్యలు మరియు సీజనల్ వ్యాధులపై అవగాహన. 2. మంచినీటి వనరుల క్లోరినేషన్, పైపులైను మరమ్మతులు.3. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం నిర్వహణ పై సమీక్ష ఉంటుంది. అందరూ అధికారులు రెవిన్యూ, పంచాయితీ విభాగం,నీటిపారుదల, మేడికల్, ఐసీడీఎస్,విద్యాశాఖ, హాస్టల్ వెల్ఫేర్, మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, రోడ్లు భవనములు, పోలీస్ శాఖ ,మత్స్య శాఖ శాఖా పరమైన నివేదికలతో రావాలని ఎంపీడీఓ తెలిపారు.

## రాష్ట్ర గవర్నర్ కు స్వాగతం పలికిన చైర్మన్లు, మేయర్, ఎమ్మెల్యేలు



**హన్మకొండ మహా;** కాకతీయ విశ్వవిద్యాలయ 23వ స్నాత కోత్సవ వేడుక నిమిత్తం హనుమకొండ నగరానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలసి రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య , నగర మేయర్, గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరాం రెడ్డి నిట్ అతిథి గృహంలో ఆయన ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వీరి వెంట ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈ వి శ్రీనివాస్ రావు, ముఖ్య నాయకులు, తదితరులు, ఉన్నారు.

## టీబీ నిర్మూలనకు ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలి

### తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



**హన్మకొండ మహా;** క్షయ (టీబీ) వ్యాధి నిర్మూలనకు పకడ్బందీ ప్రణాళికతో కలెక్టర్లు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీ చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సూచించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో హనుమకొండ, వరంగల్ జిల్లాలలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టీబి నిర్మూలనకు తీసుకుంటున్న చర్యల పై రెండు జిల్లాల కలెక్టర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో గవర్నర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ టీబీ వ్యాధి నిర్మూలనకు ఇరు జిల్లాల కలెక్టర్లు, రెడ్ క్రాస్ సొసైటీ సమన్వయంతో పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. దేశంలో టీబీ వ్యాధి నిర్మూలననే లక్ష్యంగా ప్రధాని టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం తీసుకువచ్చారని అన్నారు. టీబీ వ్యాధి నిర్మూలనకు స్క్రీనింగ్ క్యాంపులను విస్తృతంగా నిర్వహించి టీబీ కేసులను గుర్తించాలన్నారు. ప్రజల్లో టీబీ వ్యాధి పట్ల అవగాహన కల్పించాలన్నారు. టీబీ నిర్మూలనకు చేపడుతున్న కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలన్నారు. టీబీ నిర్మూలన కార్యక్రమాల్లో రెడ్ క్రాస్ సొసైటీ భాగస్వామ్యం కావాలన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన పేషెంట్లకు దాతల ద్వారా పోషక ఆహార కిట్లను దాతల ద్వారా అందించాలన్నారు.

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

హనుమకొండ జిల్లాలో దాదాపుగా 9లక్షల జనాభా ఉన్నారని తెలిపారు. ఇందులో 1.98 లక్షల మంది హైరిస్క్ గ్రూపులో ఉన్నారని, వీరందరిని స్క్రీనింగ్, ఎక్స్ రే చేసి లక్షణాలు ఉన్నవారికి తెమడ పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 6923మంది కి స్క్రీనింగ్ పరీక్షలు చేయగా, ఇందులో 1389 మందికి ఎక్స్ రే పరీక్షలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఎక్స్ రే పరీక్షలలో ప్రభుత్వ వైద్యశాలలతో పాటు ప్రైవేటు ఆసుపత్రులనూ భాగస్వామ్యం చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో జూన్ 2వ తేదీ నుండి టీబీ స్క్రీనింగ్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**ఈ సమావేశంలో వరంగల్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ**

వరంగల్ జిల్లాలో 204979 మంది హై రిస్క్ గ్రూపులో ఉన్నారని, అందులో 5389మందిని ఇప్పటివరకు పరీక్షలను నిర్వహించడం జరిగిందని, ఇందులో 176 మందికి ఎక్స్ రే పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో 594మంది క్షయ వ్యాధిగ్రస్థలను గుర్తించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లాకు రూ. 60వేలు, వరంగల్ జిల్లాకు రూ. 40వేలను టీబీ పేషెంట్లకు పోషకాహార కిట్లను అందించేందుకు ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కుడా చైర్మెన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, అదేవిధంగా డాక్టర్ వాసవి రాకేష్ రెడ్డి దంపతులు హనుమకొండ జిల్లాకు రూ. 50 వేలను, డాక్టర్ వంగ హేమంత్ రెడ్డి రూ.20వేలను రాష్ట్ర గవర్నర్ సమక్షంలో కలెక్టర్లకు అందజేశారు. ముందుగా టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంపై హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన సమీక్షా సమావేశానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ విచ్చేయగా హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అడిషనల్ కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, హనుమకొండ వరంగల్ ఆర్డీవోలు రాథోడ్ రమేష్, సత్యపాల్ రెడ్డి, డిఎంహెచ్వోలు డాక్టర్ అప్పయ్య, డాక్టర్ సాంబశివరావు, రెడ్ క్రాస్ సొసైటీ నుండి డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి, రాష్ట్ర ఈసీ మెంబర్ ఇ.వి. శ్రీనివాస్ రావు, బిల్లా రమణారెడ్డి, ప్రభుత్వ వైద్య అధికారులు డాక్టర్ మోహన్ దాస్, డాక్టర్ హిమబిందు, డాక్టర్ సునీత, డాక్టర్ ఆచార్య పాల్గొన్నారు.

## నవోదయ విద్యాలయాల నోటిఫికేషన్ కరపత్రం విడుదల చేసిన కలెక్టర్



**భూపాలపల్లి మహా :** నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతిలో ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అడ్మిషన్లు కరపత్రాన్ని ఆవిష్కరించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 202627 విద్యా సంవత్సరానికి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. దరఖాస్తు చివరి తేది జూలై 29, డిసెంబర్ 13వ తేదీ పరీక్ష ఉన్నట్లు పేర్కొన్నారు. జవహర్ నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతిలో ప్రవేశం కోసం 202627 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆన్‌లైన్ దరఖాస్తుల్ని ఆహ్వానిలస్తున్నారని, ఈ నోటిఫికేషన్‌ను నవోదయ విద్యాలయ సమితి విడుదల చేసినట్లు తెలిపారు. దరఖాస్తు చేయు విద్యార్థులు https://navodaya.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని ఆయన సూచించారు.

**అర్హతలు**

విద్యార్థులు జిల్లా స్థానిక నివాసితులై ఉండాలి. 2025 26 విద్యా సంవత్సరంలో 5వ తరగతి చదువుతూ ఉండాలి. 2014 మే 1 నుండి 2016 జూలై 31 మధ్య జన్మించినవారు మాత్రమే అర్హులు. ప్రభుత్వ / ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 3వ మరియు 4వ తరగతులు పూర్తిచేసి ఉండాలి. అన్ని పాఠశాలలకు సమాచారం అందించి విద్యార్థులు దరఖాస్తు చేయు విధముగా అవగాహన కల్పించాలని డీఈఓ కు సూచించారు. పరీక్షా నిర్వహణ తేదీ డిసెంబర్ 13, 2025. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఉత్తమ విద్యా బోధన కలిగిన నవోదయ విద్యాలయాల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సమాచారం కొరకు 9110782213, 7993263431హెల్ప్ లైన్ నంబర్ల కు కాల్ చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జవహర్ నవోదయ కళాశాల ప్రిన్సిపాల్ పూర్ణిమ, .డీఈఓ రాజేందర్, నవోదయ కళాశాల మాథ్స్ ఉపాధ్యాయులు సురేష్, లిబ్రేరియన్ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**జవాని దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి జిల్లా కలెక్టర్**

ప్రజావాణిలో వచ్చిన పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదులు, సమస్యల దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం 63 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రజావాణి దరఖాస్తులతో పాటు ప్రజాభవన్ హైదరాబాద్ నుండి వచ్చిన దరఖాస్తులు వచ్చే సోమవారం లోపు పరిష్కరించి, పరిష్కార నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచడం వల్ల ప్రజావాణి కార్యక్రమ లక్ష్యం నెరవేరదని కలెక్టర్ అన్నారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడమే ఈ కార్యక్రమ ధ్యేయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తడితరులు పాల్గొన్నారు.

# రిటర్నులు ఎవరు వేయక్కర్లేదంటే..

2025 సంవత్సరం మొదలైందంటే 31.3.2025 నాటి కల్లా ప్లానింగ్, సేవింగ్స్, టీడీఎస్, టీసీఎస్, అడ్వాన్స్ టాక్స్ చెల్లింపులు... అలాగే 1.4.2025 దాటిదంటే రిటర్ను వేయడానికి సన్నద్ధం కావాలి. ఏ ఫారం వేయాలి. గడువు తేదీ ఏమిటి..? ఎంత పన్ను చెల్లించాలి..? ఇలా ఉంటాయి అందరి అలోచనలు. ఈ వారం టాక్స్ కాలంలో వ్యక్తులు ఏయే సందర్భాలలో రిటర్నులు వేయనక్కర్లేదో వివరంగా తెలుసుకుందాం. టాక్సబుల్ ఇన్‌కం లిమిట్ దాటని వ్యక్తులు నికర ఆదాయాన్ని టాక్సబుల్ ఇన్‌కం అంటారు. నికర ఆదాయం టాక్సబుల్ ఇన్‌కం లిమిట్ లోపల ఉంటే రిటర్నులు వేయాల్సిన పనిలేదు. ఇది మీకు తెలిసిన విషయమే. కొత్త విధానంలో ఏ వయసువారికైనా బేసిక్ లిమిట్ రూ.3 లక్షలుగా ఉంటుంది. వయసు బట్టి మార్పు లేదు. కానీ పాత విధానంలో మార్పులు ఉన్నాయి. ఈ బేసిక్ లిమిట్ లోపల పన్నుభారం ఉండదు. అయితే కొత్త విధానంలో రిబేటుని ఇస్తారు. అంటే పన్ను భారంలోంచి తగ్గిస్తారు. ఆదాయంలోంచి కాదు. రిబేటుని రూ.60,000కు పెంచడం వలన రూ.12 లక్షల లోపల ఆదాయం ఉన్నవారికి పన్ను పడదు.




**కేవలం బ్యాంకు వడ్డీ / పెన్షన్ ఉండి, ఎటువంటి టీడీఎస్ లేకపోతే...**

- మీ ఆదాయం కేవలం వడ్డీ అనుకోండి. సేవింగ్స్ అకౌంట్స్ కానీ ఎఫ్‌డీలు కానీ లేదా పెన్షన్ కాని వ్వండి లేదా ఈ రెండు కలిపి కానివ్వండి.. వెరసి మొత్తం టాక్సబుల్ ఇన్‌కం దాటకూడదు. అలాగే డివిడెండ్లు, టీడీఎస్ ఉండకూడదు. అటువంటి వారు నిశ్చింతగా ఉండొచ్చు. ఇదే ఉదాహరణలో టీడీఎస్ ఉంటే రిటర్ను వేయాలి.
- గృహిణులు, విద్యార్థులు కూడా వేయనవసరం లేదు.
- ఇంటి నిర్వహణ నిమిత్తం భర్త తన టాక్సబుల్ ఇన్‌కం నుంచి లేదా మిహాయింపు రశీదులో ఎంత ఇచ్చినా పన్ను పడదు. పోపుల డబ్బాలో మిగిలిన మొత్తానికి పన్ను ఉండదు. అలాగే పిల్లలకు ఇచ్చిన పాకెట్ మనీకి కూడా పన్ను పడదు.
- ఎన్నారైలకు ఇండియాలో టాక్సబుల్ ఇన్‌కం లిమిట్ రూ.2.50 లక్షల లోపల ఉంటే రిటర్ను వేయక్కర్లేదు.
- సీనియర్స్ సిటిజన్లు... కానీ షరతులకు లోబడి సెక్షన్ 194 ... ఇదొక వరం లాంటిది. కానీ అందరూ లబ్ధిదారులు కాదు. 75 సంవత్సరాలు దాటిన వారికి వర్తిస్తుంది.
- రెసిడెంటు అవ్వాలి
- 75 సంవత్సరాలు లేదా అంతకుపైబడిన వారికి మాత్రమే
- ఆదాయంలో కేవలం పెన్షన్, ఒకే బ్యాంకు అకౌంటులోని వడ్డీ ఉండాలి.
- ఒకే బ్యాంక్ అకౌంటు ఉండాలి. అది కూడా నిర్దేశిత బ్యాంకు అయ్యి ఉండాలి.
- అందులోనే పెన్షన్ జమ అవ్వాలి
- పెన్షన్+వడ్డీ మీద టీడీఎస్... ఆ బ్యాంకు లెక్కించి రికవరీ చేయాలి
- బ్యాంకు 80 ఇ, 80 ఈ మొదలైన డిడక్షన్లు పరిగణలోకి తీసుకుంటుంది. ఈ వెసులుబాటు మాత్రం ఎంగిలి చేత్తో కాకిని తోలినట్లే కొద్ది మందికే ఉపయోగపడవచ్చు. దానిని వక్రీకరించి చాలామంది, 75 ఏళ్ల వారికి పన్ను లేదని పిడివాదన చేస్తుంటారు. అది నమ్మకండి.

# సొంతంగా ఫ్లైఓవర్ కట్టుకుంటున్న రియల్‌ఎస్టేట్ కంపెనీ

సాధారణంగా ఎక్కడైనా ఫ్లైఓవర్లు ప్రభుత్వాలు నిర్మిస్తాయి. కానీ బెంగళూరులో మాత్రం ఓ రియల్ ఎస్టేట్ కంపెనీ సొంతంగా ప్రైవేట్ ఫ్లైఓవర్ నిర్మాణానికి పూనుకుంది. ఇందుకు ప్రభుత్వమూ అనుమతిచ్చింది. అయితే ఒక్కటే షరతు...బెంగళూరుకు చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ ప్రెస్టీజ్ గ్రూప్ బెల్లందూర్‌లో నిర్మాణంలో ఉన్న తమ టెక్ పార్క్‌ను ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్)తో అనుసంధానం చేయడానికి 1.5 కిలోమీటర్ల ఫ్లైఓవర్ ను నిర్మించనుంది. ఈ ఫ్లైఓవర్ పబ్లిక్ రోడ్డు పక్కగా, వర్షపునీటి కాలువ మీదుగా వెళ్తుంది. ఈ ప్రాజెక్టుకు బృహత్ బెంగళూరు మహానగర పాలికె (బీబీఎంపీ) ఆమోదం తెలిపింది. అదే సమయంలో ప్రభుత్వ భూమిలో ఫ్లైఓవర్ నిర్మించుకుంటున్నందుకు గానూ దీనికి బదులుగా కరియమ్మన అగ్రహార రోడ్డు వెడెల్పునకు ప్రెస్టీజ్ గ్రూప్ ముందుకు వచ్చినట్లు తెలిసింది. అలాగే ఫ్లైఓవర్ నిర్మాణానికి ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా తామే సొంతంగా నిధులు సమకూర్చడానికి ఈ రియల్ ఎస్టేట్ సంస్థ కట్టుబడి ఉందని 'హిందూస్థాన్ టైమ్స్' వార్తా సంస్థ కథనం పేర్కొంది. ఈ ఫ్లైఓవర్ నిర్మాణానికి ప్రెస్టీజ్ గ్రూప్ మొదట 2022



ఆగస్టులో బెంగళూరు బెంగళూరు మహానగర పాలికెకు ప్రతిపాదనను సమర్పించింది. తరువాత 2023 నవంబర్ లో సవరించిన అభ్యర్థనను సమర్పించింది. తమ ప్రైవేట్ క్యాంపస్ కు ప్రత్యేక ఫ్లైఓవర్ అవసరాన్ని చెప్పేందుకు ఎమలూరు, కరియమ్మన అగ్రహార రోడ్డు మీదుగా ఓల్డ్ ఎయిర్ పోర్ట్ రోడ్డులో తీవ్రమైన ట్రాఫిక్ రద్దీని కంపెనీ కారణంగా పేర్కొంది. రాబోయే ప్రెస్టీజ్ బీటా టెక్ పార్క్ లో 5,000 మందికి పైగా ఉద్యోగులు పనిచేసేందుకు అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే వీరి రాకపోకలకు సౌకర్యంగా ఉంటుంది. కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ తో సంప్రదింపులు జరిపిన తర్వాత ఈ ఏడాది ఏప్రిల్‌లో ఈ ప్రాజెక్టుకు ఆమోదం లభించినట్లు సమాచారం. కొత్త ఫ్లైఓవర్‌పై కేవలం ప్రెస్టీజ్ ఉద్యోగులకే కాకుండా సాధారణ ప్రజల రాకపోకలకూ అవకాశం ఉండాలని బీబీఎంపీ అధికారులు షరతు విధించారు. అన్ని చట్టపరమైన ప్రమాణాలను చేరుకుంటే, రహదారి విస్తరణ కోసం అప్పగించిన భూమికి బదులుగా సంస్థ బదిలీ చేయదగిన అభివృద్ధి హక్కులకు (టీడీఆర్) కూడా అర్హత కలిగి ఉంటుంది. టెక్ పార్క్ బిల్డింగ్ ప్లాన్‌కు అనుమతులు వచ్చిన దాదాపు ఏడాది తర్వాత ఫ్లైఓవర్ నిర్మాణానికి ఆమోదం లభించడం గమనార్హం. 70 ఎకరాలున్న ఈ స్థలానికి 2023 సెప్టెంబరులో బెంగళూరు డెవలప్మెంట్ అథారిటీ (బీడీఏ) నుంచి ప్రాథమిక అనుమతి లభించింది. బెంగళూరు స్మార్ట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ టెక్నికల్ డైరెక్టర్ ఈ ప్రాజెక్టు ఆమోదాన్ని ధృవీకరించారు. ఫ్లైఓవర్‌తో పాటు 40 అడుగుల వెడల్పుతో కనెక్టింగ్ రోడ్‌కు కూడా ప్రెస్టీజ్ సంస్థ నిధులు సమకూర్చనుంది. ఈ రోడ్డుతో సక్రా హాస్పిటల్ రోడ్డుకు ప్రయాణ దూరం 2.5 కిలోమీటర్లు తగ్గుతుంది. మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం కోసం విస్తృత కృషిలో భాగంగానే ఈ ప్రాజెక్ట్‌ను రూపొందించినట్లు ఆయన తెలిపారు.

# ఇక ఈ బ్యాంక్‌లోనూ మినిమమ్ బ్యాలెన్స్ అక్కర్లేదు..

పేదలు, సామాన్యులకు బ్యాంకింగ్ సేవలను మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వ రంగ బ్యాంకులు ఒక్కొక్కటిగా ముందుకువస్తున్నాయి. ఇందులో భాగంగా బ్యాంక్ ఖాతాల్లో కనీస బ్యాలెన్స్ నిర్వహించకపోతే విధించే చార్జీలను రద్దు చేస్తున్నాయి. తాజాగా బ్యాంక్ ఆఫ్ బరోడా ఈ జాబితాలో చేరింది. ప్రామాణిక పొదుపు ఖాతాల్లో కనీస బ్యాలెన్స్ ఛార్జీలను తొలగించింది. బ్యాంక్ ఆఫ్ బరోడాలో మినిమమ్ బ్యాలెన్స్ ఛార్జీల తొలగింపు జూలై 1 నుంచి అమల్లోకి వచ్చింది. ఈ మార్పు ప్రీమియం ఉత్పత్తులు మినహా అన్ని సాధారణ పొదుపు ఖాతాలకు వర్తిస్తుంది. కెనరా బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్‌లు ఇటీవలే పొదుపు ఖతాలకు కనీస బ్యాలెన్స్ ఛార్జీలు తొలగించిన తర్వాత బ్యాంక్ ఆఫ్ బరోడా కూడా అనుసరించింది. ఇక అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2020లోనే మినిమమ్ బ్యాలెన్స్ ఆవశ్యకతలను ఎత్తివేస్తూ ఈ దిశగా చర్యలు తీసుకుంది. మినిమమ్ బ్యాలెన్స్ లేని ఖాతాలపై విధిస్తున్న జరిమానాలపై ఆర్థిక మంత్రిత్వ శాఖ, ప్రభుత్వ రంగ బ్యాంకుల మధ్య చర్చలు కొనసాగుతున్న క్రమంలో ఈ మార్పు చోటు చేసుకుంది. చౌక కరెంట్, పొదుపు ఖాతాల డిపాజిట్ల వాటాలో తగ్గుదలను బ్యాంకులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ అంశం దృష్టిని ఆకర్షించింది.




# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం ఫ్లాట్‌గా ముగిశాయి. ట్రంప్ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోని దేశాలకు ఆగస్టు 1 నుంచి సుంకాలు అమలు చేస్తామని అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ ప్రకటించపడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. దీంతో భారత ఈక్విటీ బెంచ్‌మార్క్ సూచీలు ఫ్లాట్‌గా స్థిరపడ్డాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 9.61 పాయింట్లు (0.01 శాతం) స్వల్పంగా లాభపడి 83,442.50 వద్ద ముగియగా, నిఫ్టీ 50 25,461.3 స్థాయిలో ముగిసింది. విస్తృత మార్కెట్లలో ఎన్ఎస్ఈ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.27 శాతం, ఎన్ఎస్ఈ స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.44 శాతం నష్టపోయాయి. నిఫ్టీ ఎఫ్ఎంసీజీ ఇండెక్స్ 1.68 శాతం లాభపడగా, గోద్రేజ్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్, డాబర్ ఇండియా, హిందుస్థాన్ యూనిలీవర్, ఇమామీ, బ్రిటానియా, వరుణ్ బేవరేజెస్ షేర్లు లాభపడ్డాయి. నిఫ్టీ ఆయిల్ అండ్ గ్యాస్, నిఫ్టీ ఎనర్జీ కూడా గ్రీన్‌లో స్థిరపడ్డాయి. నిఫ్టీ ఐటీ, మెటల్, బ్యాంక్, ఆటో, కన్జ్యూమర్ డ్యూరబుల్స్, ఫార్మా షేర్లు నష్టాల్లో ముగిశాయి. భారత్ ఎలక్ట్రానిక్స్, టెక్ మహీంద్రా, అల్ట్రాటెక్, హెచ్‌సీఎల్ టెక్, మారుతి, ఇన్ఫోసిస్, ఎస్‌బీఐ 2.4 శాతం వరకు నష్టపోయాయి. మరోవైపు హెచ్‌యూఎల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ట్రెంట్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఏషియన్ పెయింట్స్, ఐటీసీ, అదానీ పోర్ట్స్ 3 శాతం వరకు లాభపడ్డాయి.





## దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL



# నటితో అసభ్య ప్రవర్తన.. మద్యం మత్తులో ప్రముఖ నేత కుమారుడి వీరంగం

**ముంబై:** ముంబైలో కలకలం. మద్యం మత్తులో మహారాష్ట్ర నవనిర్మాణ సేన నాయకుడు జావేద్ షేక్ కుమారుడు రాహిల్ జావేద్ వీరంగం సృష్టించాడు. పీకల దాకా మద్యం సేవించి నటి రాజశ్రీ మోరే పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. ఆమె కారును ఢీకొట్టి దూర్భలాడాడు. తనతో ఎందుకు ఇలా అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని ప్రశ్నిస్తే.. ఇదిగో కావాలంటే డబ్బులు తీసుకో అంటూ నటిని బెదిరిస్తున్న వీడియోలో వెలుగులోకి వచ్చాయి. గత ఆదివారం (జూలై 6న) ముంబైలోని అంధేరి ప్రాంతంలో రాహిల్ మోతాదుకు మించి మద్యం సేవించాడు. అంధేరి నుంచి మరో ప్రాంతానికి వెళుతుండగా.. మార్గం మధ్యలో నటి రాజశ్రీ మోరే కారును ఢీ కొట్టాడు. దీంతో రాజశ్రీ.. రాహిల్‌పై వాగ్వాదానికి దిగింది. అర్ధ నగ్నంగా ఉన్న రాహిల్ ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. మా నాన్న ఎవరో నీకు తెలుసా? మహారాష్ట్ర నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షుడు జావెద్ షేక్ అని బెదిరించాడు. ఇరువురి వాగ్వాదంపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించిన పోలీసులతో రాహిల్ ఘర్షణకు దిగారు. తాజా సమాచారం ప్రకారం.. రాహిల్‌పై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలుస్తోంది. ఇటీవల మరాఠీ భాషను బలవంతంగా తమపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారంటూ ఆమె చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఎంఎన్ఎస్ కార్యకర్తలు తనని లక్ష్యంగా చేసుకున్నారని రాజశ్రీ ఆరోపించారు. ఘటన తాలూకు వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ప్రస్తుతం ఈ ఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.





**మహారాష్ట్రలో భాషా వివాదం**

మహారాష్ట్రలో భాషా వివాదం రాజుకుంది. ముంబైలో నివసించే వారు మరాఠీని తప్పనిసరిగా నేర్చుకోవాల్సిన అవసరం లేదంటూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సీనియర్ నాయకుడు సురేశ్ భయ్యాజీ జోషి చేసిన వ్యాఖ్యలపై దుమారం చెలరేగింది. దీనిపై ప్రతిపక్షాలు భగ్గుమన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా శివసేన (యూబీటీ) శ్రేణులు నిరసనలు చేపట్టాయి. దీంతో మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ వెంటనే అప్రమత్తమయ్యారు. ముంబైతోపాటు మహారాష్ట్ర భాషగా మరాఠీని ఆయన అభివర్ణించారు. ఇక్కడ నివసించే ప్రతి ఒక్కరూ మరాఠీని నేర్చుకుని మాట్లాడి తీరవలసిందేనంటూ స్పష్టంచేశారు. మీ మాతృభాషను మీరు ప్రేమించి, గౌరవిస్తే ఇతర భాషల పట్ల కూడా మీరు అలాగే వ్యవహరిస్తారు అని ఫడ్నవీస్ చెప్పారు.

**నటి రాజశ్రీ మోర్సేపై విమర్శలు**

ఈ వివాదంపై నటి రాజశ్రీ మోరే స్పందించారు. మహరాష్ట్రలో మరాఠీ భాషను తప్పనిసరి చేయడంపై సోషల్ మీడియా వేదికగా పలు ప్రశ్నలు సంధించారు. ఓ వీడియోను విడుదల చేశారు. ఆ వీడియోలో.. మరాఠీలు ఎక్కడ ఉన్నా కష్టపడి పనిచేస్తారు. కానీ భాషను రద్దు ప్రయత్నం చేయడం వల్ల వలసదారులు నగరం విడిచిపెడతారని అన్నారు. అదే జరిగితే ముంబైలోని స్థానిక మరాఠీ సమాజం పరిస్థితి మరింత దిగజారిపోతుందని ఆమె హెచ్చరించారు. ఈ ప్రకటనల తర్వాత, నటి రాజశ్రీ మోర్సేపై విమర్శలు వెల్లువెత్తాయి.నేపథ్యంలో, రాజ్‌శ్రీ బహిరంగంగా క్షమాపణలు చెప్పారు. మరాఠా భాషపై స్పందించిన వీడియోను డిలీట్ చేశారు.



# దర్శన్ కేసు స్ఫూర్తితో..!
## కర్ణాటకలో మరో దారుణం

కర్ణాటకలో దారుణం చోటు చేసుకుంది. తన గర్ల్‌ఫ్రెండ్‌కు అసభ్యకరమైన మెసేజ్‌లు పెట్టాడని ఓ యువకుడు.. మరో యువకుడిపై తన స్నేహితులతో కలిసి దాడికి పాల్పడ్డాడు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నెలమంగళ తాలుకా సోలదేవనహళ్లిలో జరిగిన ఘటన వివరాల్లోకి వెళ్తే.. కుశాల్ అనే కుర్రాడు గతంలో ఓ యువతిని ప్రేమించాడు. అయితే తర్వాత ఇద్దరికీ బ్రేకప్ కాగా, ఆ యువతి మరో యువకుడితో రిలేషన్ మొదలుపెట్టింది. ఇది భరించలేని కుశాల్.. సదరు యువతికి అసభ్య సందేశాలు పంపాడు. ఈ విషయాన్ని సదరు యువతి తన తాజా ప్రియుడికి చెప్పింది. దీంతో రగలిపోయిన సదరు యువకుడు తన స్నేహితులతో కలిసి కుశాల్‌పై దాడికి పాల్పడ్డాడు. అయితే.. కుశాల్‌ను కిడ్నాప్ చేసి.. ఓ బహిరంగ ప్రదేశంలోకి ఈడ్చుకెళ్లి పడేశారు. పది మంది అతన్ని చుట్టుముట్టి కాళ్లతో, కర్రలతో తన్నారు. బట్టలు విప్పించి.. ప్రైవేట్ బాగాలపై దాడి చేస్తూ హింసించారు. దాడి సమయంలో ఆ యువతి కూడా అక్కడే ఉంది. దాడికి పాల్పడిన టైంలో ఆ గ్యాంగ్ మొత్తం కర్ణాటకలో సంచలనం సృష్టించిన రేణుకాస్వామి కేసు ప్రస్తావన తెచ్చి మరీ కుశాల్‌పై దాడికి పాల్పడింది. వీడు మరో రేణుకాస్వామిరా అంటూ ఒక్కొక్కరుగా కుశాల్‌ను చితకబాదారు. ఇది కూడా ఆ కేసులాగే ముగుస్తుందంటూ హెచ్చరించారు కూడా. జూన్ 30వ తేదీన ఈ ఘటన జరగ్గా.. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాకు ఎక్కింది. బాధితుడి ఫిర్యాదు మేరకు 10 మందిపై సోలదేవనహళ్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పటిదాకా 8 మందిని అరెస్ట్ చేశారు. కిడ్నాప్, దాడి, బెదిరింపు, వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టింగ్ తదితర సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. కన్నడనాట చాలెంజింగ్ స్టార్‌గా పేరున్న దర్శన్ నటి పవిత్రగౌడకు అసభ్య సందేశాలు పంపాడన్న కోపంతో తన అభిమాని అయిన రేణుకా స్వామి అనే వ్యక్తిని సుపారీ గ్యాంగ్‌తో కిడ్నాప్ చేయించి.. అత్యంత దారుణంగా హింసించి చంపాడని తెలిసిందే. ఈ ఉదంతం కర్ణాటకను మాత్రమే కాదు.. యావత్ దేశాన్ని కుదిపేసింది. ప్రస్తుతం ఈ కేసులో దర్శన్ బెయిల్ మీద బయట ఉన్నాడు.

# మహాతీరంలో పాక్ నౌక?..
## అంతటా హై అలర్ట్




**ముంబై:** మహారాష్ట్ర తీరంలో కలకలం చెలరేగింది. భారత నావికాదళ రాడార్ సముద్రంలో ఒక అనుమానాస్పద నౌకను గుర్తించగా, అది పాకిస్తాన్ ఫిషింగ్ నౌక అయివుండవచ్చని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రేవ్‌దండా తీరం సమీపంలో ఈ అనుమానాస్పద నౌక కనిపించిన దరిమిలా మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ తీరం వెంబడి భద్రతను మరింతగా పెంచారు. తీరం వెంబడి పోలీసు దళాలను మోహరించారు. ముందు జాగ్రత్త చర్యగా రాయగఢ్ జిల్లాలో భద్రతను పెంచారని ఒక అధికారి తెలిపారు. ఆదివారం రాత్రి భారత నావికాదళ రాడార్ రెవ్‌దండాలోని కొర్లై తీరానికి రెండు నాటికల్ మైళ్ల దూరంలో అనుమానస్పద నౌకను గుర్తించింది. ప్రస్తుతం పోలీసులు, సముద్రతీర భద్రతా సిబ్బంది ఆ నౌక కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. రాయ్‌గడ్ పోలీసులు, క్విక్ రెస్పాన్స్ టీమ్ (క్యూఆర్‌టీ), బాంబ్ డిటెక్షన్ అండ్ డిస్పోజల్ స్క్వాడ్ (బీడీడీఎస్), నేవీ కోస్ట్ గార్డ్ సిబ్బంది అనుమానాస్పద నౌక ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నారు. రాయ్‌గడ్ పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) అంచల్ దలాల్, ఇతర సీనియర్ పోలీసు అధికారులు తీరానికి చేరుకున్నారు. ఆ నౌకను చేరుకునేందుకు అధికారులు ప్రయత్నించారు. అయితే వాతావరణం అనుకూలంగా లేని కారణంగా వారు వెనుదిరిగారు. భారీ వర్షాలు, బలమైన గాలుల కారణంగా పడవను గుర్తించి, దానిని చేరుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలు సఫలం కావడం లేదు.



# మెట్రోలో జనం కిటకిట..
## తొక్కిసలాట భయంలో..

మహారాష్ట్రలోని ముంబై మెట్రోలో సోమవారం ప్రయాణికుల రద్దీ విపరీతంగా పెరిగింది. దీనికి సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. ముంబై మెట్రో అధికారులు తెలిపిన వివరాల ప్రకారం సాంకేతిక లోపం కారణంగా మెట్రో రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నందున ప్రయాణికుల రద్దీ విపరీతంగా పెరిగింది. వెర్సోవా ఘట్కోపర్ లైన్ వన్‌లో మెట్రో రాకపోకల్లో జాప్యం జరుగుతున్నదన్నారు. ప్రయాణికుల విపరీతమైన రద్దీ కారణంగా ఘాట్కోపర్ స్టేషన్‌లో తొక్కిసలాట తరహా పరిస్థితి ఏర్పడిందని, త్వరగా చర్యలు తీసుకోవాలని ఒక యూజర్ 'ఎక్స్' ఫ్లాట్‌ఫారంలో కోరారు. దీనిపై అధికారులు స్పందిస్తూ మెట్రో కార్యకలాపాలు సాధారణ స్థితికి చేరుకున్నాయని అధికారులు తెలిపారు. ముంబై మెట్రో రద్దీపై సోషల్ మీడియా యూజర్స్ పలు రకాలుగా కామెంట్లు చేస్తున్నారు. కొందరు ఈరోజు ఆఫీసుకు వెళ్లలేమని, వర్క్ ఫ్రమ్ హోమ్ కావాలని బాస్‌లకు మెసేజ్ పెట్టామని తెలిపారు. ప్రభుత్వం ముంబైలోని రైలు సేవలపై దృష్టి సారించాలని పలువురు కోరారు.

# ఆ ప్రోత్సాహంతోనే నిర్మాతగా.. అది బన్నీ వాసు నుంచే నేర్చుకున్నా..

**"ఒకప్పుడు శాటిలైట్ హక్కులు, ఆ తర్వాత హిందీ డబ్బింగ్ హక్కులు, ఇటీవల ఓటీటీ ... ఇలా ఒక్కో టైమ్‌లో ఒక్కో విధంగా నిర్మాతలకు ఆదాయం వస్తుంటుంది. కానీ ఈ అన్ని దశల్లోనూ థియేటర్స్‌లో ఆడిన సినిమాలే ఎక్కువ లాభాలను తీసుకువచ్చాయి. థియేటర్స్‌లో ఆడిన సినిమాలే మంచివని నిర్మాతలు మరింత నమ్మితే ఎగ్జిబిషన్, డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థలు కూడా బాగుంటాయి. ఓటీటీ వాళ్ల నుంచి డబ్బులొస్తాయి అని హీరో–డైరెక్టర్ కాంబినేషన్‌ని సెట్ చేసుకుని ఇటీవల వచ్చిన కొన్ని సినిమాలు వర్కౌట్ కాలేదు" అని నిర్మాత ఎస్‌కేఎన్ అన్నారు.**

**ఈరోజుల్లో మూవీ చేశాం..**

సోమవారం (జూలై 7) ఆయన బర్త్ డే. ఈ సందర్భంగా ఆదివారం విలేకరుల సమావేశంలో ఎస్‌కేఎన్ మాట్లాడుతూ– ''జర్నలిస్ట్‌గా ఉన్న నేను చరణ్, బన్నీ (రామ్‌చరణ్, అల్లు అర్జున్) సలహా మేరకు పీఆర్‌ఓగా కెరీర్ ఆరంభించాను. అయితే దర్శకుడు మారుతి తన దర్శకత్వంలో చేయబోయే సినిమాకు నిర్మాతగా ఉండమని ప్రోత్సహించాడు. అలా మారుతి దర్శకత్వంలో నేను, శ్రేయాస్ శ్రీను కలిసి 'ఈ రోజుల్లో..' సినిమా చేశాం. ఆ సినిమా సక్సెస్‌తో నిర్మాతగా నా జర్నీ మొదలైంది.

**25 మంది తెలుగమ్మాయిల పరిచయం**

ఇక యూవీ క్రియేషన్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, గీతా ఆర్ట్స్, మైత్రీ... ఇలా ఇతర నిర్మాణ సంస్థలతోనూ అసోసియేట్ అయి, సినిమాలు చేస్తున్నానంటే ఇందుకు కారణం అల్లు అరవింద్‌గారు ఇచ్చిన ప్రోత్సాహం. ఎలాంటి కష్టం వచ్చినా స్థిరంగా ఉండటం మిత్రుడు, నిర్మాత బన్నీ వాసు నుంచి నేర్చుకున్నా. అల్లు అర్జున్‌గారి నుంచి నాకు మోరల్ సపోర్ట్ ఎప్పుడూ ఉంటుంది. అయితే నిర్మాతగా ఉండటం అనేది ముళ్ల సింహాసనం లాంటిది. ఇక 25 మంది తెలుగు అమ్మాయిలను పరిచయం చేయాలనే టార్గెట్‌తో ఏడెనిమిది మందిని పరిచయం చేశాను.

**సినిమాలు**

హీరోయిన్స్ అని మాత్రమే కాకుండా... ఇతర విభాగాల్లోనూ చాన్స్ కల్పిస్తున్నాం. త్వరలో ఓ మహిళా దర్శకురాలిని పరిచయం చేయనున్నాను. ఇక రష్మిక 'ది గర్ల్‌ఫ్రెండ్', కిరణ్ అబ్బవరం 'చెన్నై లవ్ స్టోరీ' సినిమాలు సెట్స్‌పై ఉన్నాయి. తెలుగు 'బేబీ' హిందీ రీమేక్ షూటింగ్ వచ్చే నెల ప్రారంభిస్తాం. సంతోష్ శోభన్, అలేఖ్య హారికల సినిమా స్క్రిప్ట్ వర్క్ జరుగుతోంది. నూతన దర్శకులు కృష్ణ, అవినాష్‌లతో సినిమాలు ఉన్నాయి. 'ది రాజాసాబ్' తర్వాత మారుతితో ఓ సినిమా, హిందీ 'బేబీ' తర్వాత సాయి రాజేశ్‌తో మరో సినిమా ఉన్నాయి.



## రామాయణ కోసం వారిద్దరికి భారీ రెమ్యునరేషన్

బాలీవుడ్‌లో అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న చిత్రం 'రామాయణ'. దంగల్ మూవీ దర్శకుడు నితీశ్ తివారీ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో రాముడిగా బాలీవుడ్ హీరో రణ్‌బీర్ కపూర్ నటిస్తుండగా.. సీతగా సాయిపల్లవి కనిపించనున్నారు. అయితే, వారిద్దరి రెమ్యునరేషన్ గురించి పలు వార్తలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. రెండు భాగాలుగా రానున్న ఈ చిత్రం.. 2026 దీపావళికి మొదటి భాగం, 2027 దీపావళికి రెండో భాగం విడుదల కానున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు.

రామాయణ చిత్రం రెండు భాగాలు కలిపి సుమారు రూ. 1600 కోట్లకు పైగా బడ్జెట్‌తో తెరకెక్కనుందని సమాచారం. విజువల్ వండర్‌గా రానున్న ఈ మూవీని రాకింగ్ స్టార్ యశ్ నిర్మాణ సంస్థ మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్, అలాగే నమిత్ మల్హోత్రా నిర్మాణ సంస్థ ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్ సంయుక్తంగా కలిసి ఈ మూవీని నిర్మిస్తున్నాయి. దేశంలోనే అత్యంత ఖరీదైన సినిమాగా 'రామాయణ' చరిత్ర సృష్టించింది. అయితే, ఈ సినిమాలో రాముడిగా నటిస్తున్న రణ్‌బీర్ కపూర్ రూ. 150 కోట్లు రెమ్యునరేషన్ తీసుకుంటున్నట్లు సమాచారం. రెండు భాగాలకు కలిపి ఈ మొత్తం తీసుకుంటున్నారని టాక్. సీతగా నటిస్తున్న సాయిపల్లవి రూ. 15 కోట్ల వరకు పారితోషికం తీసుకుంటున్నట్లు ఇండస్ట్రీలో ఒక వార్త వైరల్ అవుతుంది.

రామాయణ సినిమాలో లంకాధిపతి రావణుడి పాత్రలో 'కేజీఎఫ్' ఫేమ్ యశ్ కనిపించనున్నారు. రవి దూబే (లక్ష్మణుడు), సన్నీ డియోల్ (ఆంజనేయుడు)గా కనిపించనున్నారు. వీరితో పాటు వివేక్ ఒబెరాయ్, రకుల్ ప్రీత్ సింగ్, లారా దత్తా, కాజల్ అగర్వాల్, అరుణ్ గోవిల్, షీబా చద్దా వంటి సూపర్‌స్టార్స్ ఈ మూవీ కోసం పనిచేస్తున్నారు. దంగల్ సినిమాతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న నితేశ్ తివారీ ఈ ప్రాజెక్ట్‌ను తెరకెక్కిస్తుండటంతో అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు.





## స్కూల్ నుంచి పారిపోయా..

### బస్టాండ్‌లో ఉండగా నా చెవి మెలేసి..

చాలామందికి చిన్నతనంలో అమ్మ కంటే అమ్మమ్మ అంటేనే ఎక్కువ ఇష్టం. ఆమె చేసే గారాబం, చూపించే ప్రేమకు అసలు తనను వదిలి వెళ్లబుద్ధి కాదు. బాలీవుడ్ హీరోయిన్ కాజోల్ (Kajol)కు కూడా అమ్మమ్మ అంటే బోలెడంత ఇష్టం. తనకోసం చిన్నతనంలో చేసిన ఓ సాహసాన్ని తాజాగా ఓ ఇంటర్వ్యూలో గుర్తు చేసుకుంది.

**11 ఏళ్ల వయసులో సాహసం**

నేను బోర్డింగ్ స్కూల్‌లో చదివాను. ఓసారి మా అమ్మమ్మకు ఆరోగ్యం బాగోలేదని తెలిసింది. అప్పుడు నా వయసు 11 ఏళ్లు. అమ్మకు ఫోన్ చేస్తే.. నాకు ఎగ్జామ్స్ ఉన్నందున ఇంటికి రావొద్దని చెప్పింది. డిసెంబర్‌లో సెలవులు ఇస్తారు కదా.. అప్పుడు ఇంటికి రావొచ్చులే అంది. నాకేమో అమ్మమ్మ గురించి తెలిశాక అక్కడ ఉండబుద్ధి కాలేదు. అప్పటికే నా స్నేహితురాలు కూడా ఎందుకో బాధగా ఉంది. దీంతో మేమిద్దరం స్కూల్ నుంచి పారిపోవాలని నిర్ణయించుకున్నాం. ఎలాగైనా ముంబై వెళ్లిపోవాలనుకున్నాం.

**అమ్మ ఫోన్ చేసిందని అబద్ధం**

నేను చదువుకుంటున్న టౌన్ పంచంగిలో మా చుట్టాలున్నారు. అలా మా మామయ్యను కలుసుకుని.. 'అమ్మ నాకు ఇంటికి రమ్మని ఫోన్ చేసింది. నన్ను బస్టాండ్‌కు తీసుకెళ్లు' అని చెప్పాను. ఆయన నిజమని నమ్మి నన్ను బస్టాప్‌కు తీసుకెళ్లాడు. అంతా అనుకున్నట్లుగానే జరుగుతోంది.. ఇక ఇంటికి వెళ్లిపోవచ్చు అనుకునే సమయంలో ప్లాన్ రివర్స్ అయింది. బస్ కోసం ఎదురుచూస్తుండగా స్కూల్‌లో పనిచేసే నన్స్.. నన్ను, నా ఫ్రెండ్‌ను వెతుక్కుంటూ వచ్చారు. నా చెవులు మెలేస్తూ తిరిగి స్కూల్‌కు తీసుకెళ్లారు అని నవ్వుతూ చెప్పుకొచ్చింది.

**దూరాన్ని లెక్క చేయకుండా..**

కాజోల్ పంచంగి పట్టణంలో హాస్టల్ వసతి ఉన్న స్కూల్‌లో చదువుకుంది. అక్కడి నుంచి ముంబై వెళ్లాలంటే కనీసం ఐదు గంటల సమయమైనా పడుతుంది. కానీ అమ్మమ్మపై ఉన్న ప్రేమ.. ఆ దూరాన్ని లెక్క చేయనివ్వలేదు. ఎలాగైనా ఇంటికి వెళ్లాలనుకున్న ఆమె స్కూల్ మేనేజ్‌మెంట్‌కు దొరికిపోవడంతో ప్లాన్ బెడిసికొట్టింది. కాజోల్ ప్రధాన పాత్రలో నటించిన మా చిత్రం ప్రస్తుతం థియేటర్లలో రన్ అవుతోంది.



## వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేశా.. నన్ను వదిలేశారు

రష్మిక మందన్నా.. సక్సెస్‌ఫుల్ హీరోయిన్‌గా రాణిస్తోంది. వందకోట్లు, వెయ్యికోట్ల కలెక్షన్ సినిమాలతో బాక్సాఫీస్ క్వీన్‌గా ఇండస్ట్రీనే షేక్ చేస్తోంది. అయితే ఇంతటి భారీ విజయాలను చూస్తున్న రష్మిక.. సెలవు దినాల్లో మాత్రం కంటికి ధారగా ఏడ్చేస్తోందట! ఎందుకో రష్మిక మాటల్లోనే చదివేద్దాం.. నాకు ఓ చెల్లి ఉంది. నాకంటే 16 ఏళ్లు చిన్నది. తనకిప్పుడు 13 ఏళ్లుంటాయి. నా కెరీర్ ప్రారంభమైనప్పటినుంచి.. దాదాపు ఎనిమిదేళ్లుగా తనతో గడిపే సమయమే దొరకడం లేదు. తన ఎదుగుదలను దగ్గరుండి చూడలేకపోతున్నాను.

**మిస్ అవుతున్నా..**

ఇప్పుడు తను నా హైట్‌కు వచ్చేసింది. ఈ ప్రయాణంలో నేను ఆగకుండా పరిగెడుతూనే ఉన్నానని అర్థమైంది. ఒక్క క్షణం వెనక్కి తిరిగి చూసుకుంటే నేను ఏం మిస్ అవుతున్నానో అర్థమవుతోంది. ఇంటికి వెళ్లి ఏడాదిన్నర అవుతోంది. నా స్నేహితులను కలిసి చాలాకాలమే అయిపోయింది. వాళ్లు ఏదైనా ప్లాన్ చేసినప్పుడు నన్నూ పిలిచేవారు. కానీ ఇప్పుడు నాకెలాగో అంత టైం ఉండదని వాళ్లే డిసైడ్ అయి దూరం పెట్టేస్తున్నారు. ఇవన్నీ నన్ను చాలా బాధిస్తున్నాయి. ఎవరూ లేనప్పుడు మనసు తేలిక చేసుకోవడానికి ఏడ్చేస్తున్నాను.

**బ్యాలెన్స్ చేసేందుకు ట్రై చేస్తున్నా..**

మా అమ్మ ఎప్పుడూ చెప్తుండేది.. వృత్తిలో రాణించాలంటే వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేయాలి.. అదే వ్యక్తిగత జీవితం కావాలంటే వృత్తిని త్యాగం చేసుకోక తప్పదు అని! నేను రెండింటినీ బ్యాలెన్స్ చేయాలని ప్రయత్నిస్తున్నాను. అందుకోసం ప్రతిరోజు యుద్ధం చేస్తూనే ఉన్నాను అని భావోద్వేగానికి లోనైంది. రష్మిక చివరగా కుబేర సినిమాలో నటించింది. ప్రస్తుతం థామా, ద గర్ల్‌ఫ్రెండ్, మైసా చిత్రాలు చేస్తోంది.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020,
PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com